వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 17, ఆగస్టు 2024 | 16 పేజీలు




### సీజనల్ వ్యాధుల చికిత్సలో

## ప్రైవేట్ ఆస్పత్రులు బాధ్యతగా వ్యవహరించాలి



16లో..

# చిల్లర కష్టాలు



2లో..

**మార్కెట్లో కనిపించని నోట్లు**

**నాణాలు ఉన్న చెల్లవంటూ వదంతులు**

పరకాల-ప్రభాతవార్త: మార్కెట్లో రూ.10కరెన్సీ నోట్ల కొరత తీవ్ర సమస్యగా మారింది.ఎక్కడ రూ.20 నోటు ఇచ్చినా తిరిగి పది రూపాయలు ఇవ్వాలంటూ లేదనే పరిస్థితి ఎదురవుతోంది. వ్యాపారులు, వాధి వ్యాపారులతో పాటు ఇటు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది.గతంలో 10రూపాయల నాణేలు చెల్లవనే గోల ఉండగా...ఇప్పుడు నోట్ల కొరత కొత్త సమస్యలు తెచ్చి పెడుతోంది. పది రూపాయల నాణేలు చెల్లవంటూ వదంతులు వ్యాపించాయి. దుకాణాలు, చిల్లర వ్యాపారులు, కూరగాయు,ఇతర మార్కెట్లలో నాణేలు చెల్లవని తీసుకోవడానికి నిరాకరించారు. తక్కువ మంది నాణేలు తీసుకుంటుండగా... చాలామంది తమ వద్ద ఉన్న నాణేలను బ్యాంకుల్లో అప్పగించి నోట్లతో మార్పిడి చేసుకున్నారు. ప్రస్తుతం పది రూపాయల నోట్ల చెలామణి తగ్గిందని వ్యాపారులు వాపోతున్నారు.



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

# పల్లెబాట పట్టిన కలెక్టర్



2లో..

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా, ప్రభాతవార్త : ప్రతిఏటా వానకాలం సీజన్ వచ్చిదంటే చాలు మన్యపై వ్యాధుల పంజా విసురుతూనే ఉంది. వైద్య ఆరోగ్యశాఖ ఎంత అప్రమత్తంగా ఉన్నా ఏజెన్సీలో గిరిజనులు రోగాలబారిన పడి ఆర్థికంగా కృంగిపోవడం తప్పడ లేదు. గత ఏడాదితో పోల్చితే జ్వరాలు తక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందిస్తారన్న నమ్మకం గ్రామీణ ప్రాంతాల ప్రజలలో లేదు. మురికి కాలువల్లోనీరు నిల్వ ఉండి దోమలు స్వైరవిహారం చేయడంతో వైరల్ జ్వరాలు జిల్లాలోని పలు మండలాల్లో ప్రజలను వెంటాడుతున్నాయి.

# నేనింతే అధికారిపై ఎమ్మెల్యే చర్యలేవి..?



16లో..

**మయూరి మండల సమాఖ్య వార్షికసభ నిర్వహించేదెప్పుడు..!**

**ఎపిఎం పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసినా...**

**ఏపిఎంపై ఎమ్మెల్యే డా.మురళీనాయక్ ఆగ్రహం ఉత్తుత్తిదేనా...**

**ఆగ్రహం వ్యక్తం చేసినా చర్యలు తీసుకోకపోవడంపై మండల వాసులు చర్చించుకోవడం ఆసక్తిగా మారిన వైనం**

నెల్లికుదురు, ప్రభాతవార్త : మండలంలోని వివిధ గ్రామాల్లోని మహిళా సంఘాలను అనుసంధానం చేస్తూ, మండల కేంద్రంలో గ్రామాల్లోని మహిళా సంఘాల నిర్వహాణ చేయడానికి మండల కేంద్రంలో ఉన్న కార్యాలయమే వెలుగు కార్యాలయం(మయూరి మండల సమాఖ్య). మండల సమాఖ్య ఆధ్వర్యంలో 2023..24 ఆర్ధిక సంవత్సరానికి గాను మండలంలోని వివిధ గ్రామాల పొదుపు సంఘాల ద్వార వచ్చిన జమ, ఖర్చులతోపాటు జీతాల చెల్లింపు తదితర ఖర్చులను వార్షిక మహాసభను నిర్వహించి పొదుపు సంఘాలతోపాటు..

## రుణమాఫీలో సాంకేతిక సమస్యలు పరిష్కరిస్తున్నాం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రుణమాఫీలో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని వ్యవసాయశాఖ, బ్యాంక్, సహకార సంఘాల అధికారులకు జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ పలుసూచనలు జారీచేస్తూ రుణమాఫీ అయిన రైతులకు వివిధ సాంకేతిక కారణాల వలన వారి అకౌంట్లలో డబ్బులు జమకాకపోవడంతో వాటిలోగల ముఖ్యమైన కారణాలను..

# చిల్లర కష్టాలు

మొదటి పేజీ తరువాయి

ప్రతీ కొనుగోలు కార్యకలాపాలన్నీ తక్కువ విలువైన కరెన్సీ పదితో అనుసంధానంగా ఉంటున్నాయి. నోట్ల కొరతకు కారణం ఏమిటనేది ఎవరికీ అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పుడు ఆటోలు, చిన్నపాటి కిరాణం, జనరల్, బేకరి దుకాణాల్లోనే కాదు ప్రతీ చిన్న, పెద్దా వ్యాపార వర్గాలకు నోటు కొరత తీరని సమస్యగా మారింది. ఏమైనా కొనుగోలు చేయాలంటే చిల్లర సమస్య ఎదురవుతోంది. మరోవైపు కొనుగోలు దారుల నిలదీతతో వ్యాపారులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చిన్న వ్యాపారులు ఏదో ఇక వస్తువు ఇచ్చేసి చేతులు దులిపేసుకుంటుండగా కొన్ని సందర్భాల్లో వ్యాపారుల వద్ద రూ.10నోటు ఇవ్వాల్సి ఒదేనంటే వాదనలు చోటు చేసుకుంటున్నాయి.

**చిల్లర వర్తకుల నుంచి ఇదే పరిస్థితి....**

కూరగాయలు, పాలు, పండ్లు, ఆకుకూరలు, కిరాణ, టీస్టాల్స్, చిరు హోటళ్ల వద్ద రూ.10 నోట్ల కొరతతో నానా ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్‌లో చిల్లర కోసం తిరిగినా ఎవ్వరు ఇవ్వలేని పరిస్థితి. ఇక పెట్రోల్ బంక్‌ల్లోనూ కొరత ఉంది. ప్రస్తుతం చాలా మంది దగ్గర ఉన్న నోట్లు కూడా చిరిగి కనిపిస్తున్నాయి. ఆర్టీసి బస్సుల్లో కొరత ఉండగా ఇప్పుడు మహాలక్ష్మి పథకం కింద మహిళల ఉచిత ప్రయాణంతో కొంత తీరినట్లయింది. జేబులో ఉన్న రూ.20 నోటుతో టీ తాగినా, ట్రాఫిక్ సెంటర్‌లో రూ.50 ఇచ్చినా తిరిగి రూ. 10 నోటు తీసుకోవాలన్నా దొరకని ఇబ్బంది. చిరు వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపారుల వరకు నోట్ల సమస్య ఎదుర్కొంటున్నారు. ప్రజలు, వ్యాపార వర్గాలు ఎదుర్కొంటున్న ఈ వివత్కర ఇబ్బందులకు పరిష్కారం చూపాల్సిన బ్యాంకు అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# పల్లెబాట పట్టిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

తాగునీరు ట్యాంకుల వద్ద పరిస్థితి దారుణంగా ఉంది. ట్యాంకుల వద్ద అపరిశుభ్రత ఉన్నా సంబంధిత అధికారులు దానిపై దృష్టిపెట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. పల్లెల్లో పశువుల కొట్టాలు, మేకలు, గొర్రెల పాకలు మురికి కూపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. దీంతో మన్యం ప్రజలు ప్రైవటు ఆసుపత్రులపాల్తై జేబులకు చిల్లుపెట్టుకొని అప్పల పాలవుతున్న పరిస్థితి దాపురిస్తున్నది వైద్యారోగ్య శాఖ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఏజెన్సీ ప్రాంతంలో జ్వారాలను నిలుపుదల చేయడంలో ఎప్పుడు ఒకడుగు వెనక ఉంటుందని ఆరోపణలు విషజ్వరాల బాధితుల నుండి వినబడుతున్నాయి. క్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ప్రభుత్వ ఆసుపత్రులలో ఆకస్మిక తనిఖీకి ముందుకు కదిలారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వాటి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకుసూచించారు. వెంకటాపురం మండలంలోని ఎదిర కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులకు అందే వైద్య సౌకర్యాల గురించి ఆరా తీశారు. రోగులకు అందిస్తున్న వైద్యంపై డ్యూటీ మెడికల్ ఆఫీసర్లతో మాట్లాడారు. అలాగే జ్వరాల భారిన పడి చికిత్స పొందుతున్న రోగులకు అందే వైద్య సదుపాయాలు కేస్ షీట్ల పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని వైద్యులను ఆదేశించారు. డెంగూకేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థల్లో కార్యక్రమాన్ని చేపట్టి నిల్వ ఉన్న నీటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చేందుకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం నూగురు గ్రామంను సందర్శించారు. అక్కడ ఉన్న ఇండ్లలోని పరిసర ప్రాంతాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విష జ్వరాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు అప్రంత్తంగా ఉండాలని పలు సూచనలుచేశారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రత మురికి నీటి గుంతలు, నిర్మూలన డ్రైనేజీ పూడికలు, చెత్తచెదారం తదితర అంశాలపై ఆయా గృహస్థులకు అవగాహన కల్పించి వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమల బారిన పడకుండా మురికి నీటి గుంటలను నిర్మూలించేందేందుకు చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ చేయించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి రెవిన్యూ రికార్డుపరిశీలించారు. మండలంలో వివిధఅంశాలు భూములు రేషన్ కార్డులు, నిత్యవసర వస్తువులు, భూముల, ఇతర ప్రజా పాలన అంశాలపై తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు.

**గొత్తికోయదూంఎ పెద్దలతో మాట కలిపిన జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

తాడ్వాయి మండలంలోని జనగలంచ గొత్తికోయగూడెంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యటించారు. గర్భిణీ స్త్రీలకి, బాలింతలకి ప్రభుత్వం నుంచి సరఫరా చేసే పోషక ఆహారపదార్థాల గురించి ఆరా తీశారు. స్థానికంగా ఉన్న అంగన్వాడి సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గొత్తికోయ గుంపు పెద్దలతో ఇక్కడ ఎప్పటి నుండి ఎంత మంది నివసిస్తున్నారు. వారు నివాసం ఉండే పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షపు, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ పర్యటన కలెక్టర్ వెంట స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



కొత్తగూడ ఆగస్టు 16 ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మ ను మండల కేంద్రంలో అంబెద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో దగ్దం చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళలపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యాలను వెంటనే వెనిక్కి తీసుకొని మహిరంగంగా మహిళలకు క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యమంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, రాష్ట్ర నాయకులు కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్‌సింగ్, లావణ్య వెంకన్న, బిట్ల శ్రీను, గోవింధాపురం మాజీ సర్పంచ్ ఇర్ప రాజేశ్వర్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, మాజీ ఎంపీటీసి హాలవత్ సౌలుకీసురేష్, గుమ్మడి సమ్మయ్య, యువజన సంఘం అధ్యక్షులు బోయిని ప్రశాంత్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు బోద ఈర్య నాయక్, మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్, కొత్తగూడ టౌన్ అధ్యక్షులు వెలుదండి వేణు, టౌన్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా, జితేందర్, రాకేష్, అల్లాడి రాజు, కృష్ణ, ఇరువ వెంకన్న, కే దాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహస్వామి దేవాలయంలో వైభవంగా వరలక్ష్మీవ్రతం

## పూజల్లో పాల్గొన్న మహిళా భక్తులు

ఖమ్మం కల్చరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:

శ్రావణమాసంలో పౌర్ణమికి ముందుకు శుక్లపక్షం రోజున వచ్చిన రెండవ శుక్రవారం రోజున మహిళలు వైభవంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. సౌభాగ్యం వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులు ఆయురోగ్యాలతో జీవించాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేకంగా మొక్కలు చెల్లించారు. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు తమ గృహంలో ప్రత్యేక పీఠంపై అమ్మవారిని ఆవాహనం చేసి ధూప దీప నైవేద్యాలతో బంగారు ఆభరణాలతో లక్ష్మీపూజలు నిర్వహించారు. ముత్తైదువులను తమ గృహాలకు ఆహ్వానించి వారికి వాయానాలు సమర్పించి అమ్మవారి దీవెనలు పొందారు. మహిళల్లో సమైక్యతను పెంపొందించడానికి వరలక్ష్మి వ్రతం పూజలు దోహదపడుతున్నాయి. ఖమ్మంనగరంలోని నరసింహస్వామి గుట్ట ఆలయంలో లక్ష్మీదేవి అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకొని పూజ ద్రవ్యాలతో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. నగరంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయం, గుట్టల బజార్, కన్యకా పరమేశ్వరాలయం, వరప్రదాత శిరిడి సాయి మందిరం, కమాన్‌బజార్ వెంకటేశ్వరస్వామి ఆలయం, రామాలయాలు, అమ్మవారి ఆలయాల్లో భక్తులు విశేష పూజల్లో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందారు.

# కోదండరామాలయంలో లక్ష్మీ పూజలు



గంగారం, ఆగస్టు 16, ప్రభాతవార్త

మండలంలోని కోమట్లగూడెం కోదండ రామాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కావడంతో భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మనన సైప సురేష్ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతం ప్రతిమలను, సత్యనారాయణస్వామి ప్రతిమలను ఏర్పాటు చేయగా ఆలయానికి వచ్చిన భక్తులు పసుపు కుంకుమలు, పూలు పండ్లతో ప్రతిమలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారి శివతివారి వచ్చిన భక్తులకు అర్చన పూజలు చేసి తెచ్చిన నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి భక్తులు కోరిన కోర్కెలు నెరవేర్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కోదండ రామాలయ కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ ఉచిత వైద్య శిబిరం



కొత్తగూడ ఆగస్టు 16 ప్రభాతవార్త

మెగా హెల్త్ ఉచిత వైద్య భిరాన్ని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) ఆదేశాల మేరకు సీతక్క ఫౌండేషన్ ఛైర్మన్ కుంజ కుసుమాంజలిసూర్య చేపట్టిన మెగా హెల్త్ వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వి రమేష్ ఎండి, డాక్టర్ నవీన్ రెడ్డి ఎండి, పీడియాట్రిక్, డాక్టర్ వి శ్రావణ్ బిఎంఎస్ క్వాలిఫైడ్ అనుభవం గల వైద్యులచే 1500 మంది రోగులకు వైద్య పరిక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, రాష్ట్ర నాయకులు కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్‌సింగ్, లావణ్య వెంకన్న, గోవింధాపురం మాజీ సర్పంచ్ ఇర్ప రాజేశ్వర్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, మాజీ ఎంపీటీసి హాలవత్ సౌలుకీసురేష్, గుమ్మడి సమ్మయ్య, యువజన సంఘం అధ్యక్షులు బోయిని ప్రశాంత్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు బోద ఈర్య నాయక్, మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్, కొత్తగూడ టౌన్ అధ్యక్షులు వెలుదండి వేణు, టౌన్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా, జితేందర్, రాకేష్, అల్లాడి రాజు, కృష్ణ, ఇరువ వెంకన్న, కే దాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

కొత్తగూడ ఆగస్టు 16 ప్రభాతవార్త

బంగ్లాదేశ్ లో హిందువుల పై మరియు హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నేడు కొత్తగూడ మండలంలోని వార్తక వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా ఉదయం 5 గంటల నుండి సాయంత్రం వరకు బంద్ పాటించాలని హిందూ ఐక్య వేదిక, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి మురలి పిలుపునిచ్చారు.

# అసెంబ్లీలో న్యాయవాద రక్షణ చట్టం బిల్లు పెట్టాలి

ఖమ్మం లీగల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:

అసెంబ్లీలో న్యాయవాద రక్షణ చట్టం బిల్లును ప్రవేశపెట్టాలని రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి, 2019 తర్వాత నమోదైన యువ న్యాయవాదులు హెల్త్‌కార్డులు ఇవ్వాలని, ఆరోగ్య భీమా పరిమితి రూ.2లక్షల నుండి రూ.5లక్షలకు పెంచాలని, స్టేట్ నోటరీల నోటిఫికేషన్ జారీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆసుపత్రుల సౌకర్యం కల్పించాలని కోరుతూ లా సెక్రటరీ అయిన రెండ్ల తిరుపతికి శ్రీకారం సెక్రెటేరియట్‌లో న్యాయవాదులు తాళ్లూరి దిలీప్, గొల్లపూడి రామారావు, కొండపల్లి శ్రీనివాస్‌చౌదరి వినతిపత్రం అందజేశారు.

## వైష్ణ దేవాలయంలో లక్ష్మీదేవి పూజలు

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి దేవాలయంలో మహాలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలోనే కాకుండా తమతమ గృహాలలో మహిళలు చాలా మంది వరలక్ష్మీ పూజలు నిర్వహించారు. పవిత్ర శ్రావణమాసంలో మూడవ శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రత దినంగా ఆచరించడం అనాదిగా ఆచారంగా వస్తున్నది. ఇందులో భాగంగా వరలాలిచ్చే తల్లి లక్ష్మీదేవికి ఆరోజు పూజలు చేసి ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చుకుంటారు. పసుపు కుంకుమలతో అమ్మవారికి అర్చనలు చేస్తారు. కాగా ఈ శుక్రవారం కూడా లక్ష్మీపూజలను ఘనంగా జరుపుకొని పిండి వంటలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. గూడూరులోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అర్చకులు వేణుగోపాలచార్యులు ఆలయంలో అమ్మవారి



విగ్రహాన్ని ఏర్పాటు చేసి వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించగా పలువురు మహిళలు పాల్గొన్నారు. కుంకుమ పూజలు చేసారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## బహుజన పోరాట వీరుడు సర్వాయి పాపన్న

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*



బహుజన పోరాట వీరుడుగా అందరి గుండెల్లో నిలిచిపోయిన సర్దార్ సర్వాయి పాపన్న చిందన్గౌడ్ ఆఫ్ ఇండియా ని టియుడబ్ల్యుజె(ఐజెయు)జిల్లా అధ్యక్షుడు, గోపా జిల్లా నాయకుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. గూడూరులో శుక్రవారం గోపా మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో గోపా నాయకులతో పాటు శ్రీనివాస్ మాట్లాడుతూ గోపా ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గోపా, కల్లుగీతకార్మికసంఘం జిల్లా, మండల నాయకులు చీకటి శ్రీనివాస్, కె శ్రీనివాస్, బి శ్రీనివాస్, కె యాదగిరి, పి వీరస్వామి, ఎస్ సుధాకర్, కె వెంకన్న, పి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర మహిళల ఆత్మగౌరవాన్ని కించపరచే విధంగా మాట్లాడాడని ఆరోపిస్తూ కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు కెటిఆర్ దిష్టిబొమ్మతో ర్యాలీ జరిపి బస్టాండ్ సెంటర్‌లో దగ్ధం చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పినప్పటికీ ఆ పార్టీ నాయకులు ఇంకా అహంకారపూరితమైన వ్యాఖ్యానాలు చేస్తున్నారని ఆరోపించారు. నియంత పోకడలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలుతో పాటు నాయకులు రాసమల్ల యాకయ్య, ఎలమందల శ్రీనివాస్, నాగరాజు, సయ్యద్ పాల్గొన్నారు.

## శనిత్రయోదశి పూజలను సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, ఆగస్టు16 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీకోదండ రామచంద్రస్వామి దేవాలయంలో శనిత్రయోదశి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రతిష్టించి ఉన్న నవగ్రహ పూజలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో భక్తులను కోరారు. ప్రతి శనిత్రయోదశి నాడు ఆలయంలో శనీశ్వరస్వామికి పూజలు నిర్వహించడం జరుగుతుందని, నేడు శనివారం శనిత్రయోదశి కావడం ఆలయంలో ఉదయం 7గం.ల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు శనీశ్వరస్వామికి, నవగ్రహాలకు శనికి తైలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతందని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు ప్రాప్తులు కాగలరని ఆయన పేర్కొన్నారు.

## రామాలయంలో వాసవిమాత పూజలు

*కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త*

కేసముద్రంలోని శ్రీసీతారామస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ సాయి సంతోషి సహకార మండలి ఆధ్వర్యంలో వాసవి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రాజేష్‌శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య మహిళలు అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు జరిపారు, కార్యక్రమంలో ఆయల కమిటీ నిర్వాహకులు బిజ్జాల ప్రభాకర్, సహకార మండలి ప్రతినిధులు తవిడిశెట్టి సుధాకర్, తవిడిశెట్టి రవీందర్, పాదుర్తి వెంకటేశ్వర్లు, వేమిశెట్టి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## ప్రజల కొరకు పని చేయండి

### ఎమ్మెల్యే మురళీనాయక్

*కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త*

అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పని చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. కేసముద్రం రైతువేదికలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి నెల నిర్వహించే సమీక్షా సమావేశాల్లో పంచాయతి కార్యదర్శి మొదలు అధికారులందరూ విధిగా పాల్గొనాలన్నారు. సమావేశాలకు రాని అధికారులపై చర్యలు తప్పవన్నారు. మండలంలోని ఏ గ్రామంలో కూడా తాగునీటి కొరత ఏర్పడకుండా చూసుకోవాలని, వైద్యాధికారులు తమ విధుల పట్ల ఎంతమాత్రం నిర్లక్ష్యం చూపరాదన్నారు. రెవెన్యూ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ అధికారులు రైతుల సమస్యల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఏ అధికారైనా ప్రజల సమస్యలకు సంబంధించి ఫోన్ చేస్తే వెంటనే స్పందించాలని, నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు తప్పవన్నారు. అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. అధికారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తేవాలన్నారు. కింది స్థాయి సిబ్బందిపై ఆధారపడి అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మండల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ వివిధ స్థాయిల నాయకులు పాల్గొన్నారు.




## బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్‌గా శోభన్

*కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త*



బిజెపి యువ మోర్చా మానుకోట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా దారావత్ శోభన్‌నాయక్ నియామక మయ్యారు. ఈమేరకు బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ ఈ నియామకాన్ని ప్రకటించారు. కాగా తన నియామకానికి సహకరించిన నాయ కులకు శోభన్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాలకనుగుణంగా తనకు అప్పగించే బాధ్యతలన్నీ నిర్వహిస్తానన్నారు.

## నేడు ఆసుపత్రుల్లో ఓపి సేవలు బంద్

*మిర్యాలగూడ, ఆగస్టు 16 ప్రభాతివార్త*

కలకత్తాలో పీజీ వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ శనివారం మిర్యాలగూడ పట్టణంలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లోఓపి సేవలు బంద్ చేస్తున్నట్లు ఐఎంఏ మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జీవనజ్యోతి, సరితలు శుక్రవారం తెలిపారు. రోగులకు కలిగే అసౌకర్యాన్ని గుర్తించి అమానవీయ ఘటన బాధ్యులపై చర్యలు కోరుతూ చేపట్టే ర్యాలీలో మానవతా వాదులు పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో

## పాపన్నగౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

*కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త*



మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను జయించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గురించి భావి తరాలకు తెలిసే విధంగా ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కెజికెఎస్ జిల్లా అధ్యక్షుడు యామగాని వెంకన్న, గోపా రాష్ట్ర కార్యదర్శి గోపి, డివిజన్ అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్‌లు డిమాండ్ చేసారు. కేసముద్రం మండల కేంద్రంలో కెజికెఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో వారు పాల్గొని మాట్లాడారు. సర్వాయి పాపన్న జయంతి రోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. కల్లుగీత కార్మికులు పొందుతున్న హక్కులన్నీ అమరుల త్యాగఫలితమేనన్నారు. ఎన్నికలకు ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని, జిల్లా కేంద్రాల్లో నీరా ప్రాజెక్టులు నెలకొల్పాలని, సొసైటీలకు ఐదెకరాల భూమి ఇవ్వాలని, గీతాకార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, ఆర్థిక భరోసా ఇచ్చేందుకు వెంటనే రూ.5వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. కల్లుగీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్లు అందించాలన్నారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు మొదెం వెంకటేశ్వర్లు, బండారి శంకరయ్య, ఒరుగంటి వెంకన్న, మేడ ఉప్పలయ్య, బొమ్మగాని ఎల్లయ్య, పుట్ట ప్రభాకర్, బుర్ర కుమారస్వామి, ముత్తిలింగం, గంధసిరి శ్రీనివాస్, రాంపెల్లి వెంకన్న, గద్దం శ్రీను పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా తాళ్లపల్లి దామోదర్ గౌడ్

**-నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే గండ్ర**

రేగొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త

కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా తాళ్లపల్లి దామోదర్ గౌడ్ నియమితులయ్యారు. మండలంలోని భాగిర్తిపేట గ్రామానికి చెందిన సినీ కళాకారులు తాళ్లపలిన దేవేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా శుక్రవారం నియామక పత్రాన్ని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా



దామోదర్ గౌడు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పదవిని ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ పదవి నాకు వచ్చేలా కృషి చేసిన అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు, ఎస్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయనేని సంపత్ రావు, నాయకులు మోదం ఉమేష్ గౌడ్, మటిక సంతోష్, ఉమ్మడి మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, ఓబిసి మండల నాయకులు వీరబ్రహ్మం, భాగిర్తిపేట గ్రామ కమిటి అధ్యక్షులు శ్రీపతి సంతోష్, తిరుపతి గౌడ్, బోల్లపల్లి చంద్రమౌళి గౌడ్, గడ్డం వెంకటస్వామి, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

కాళేశ్వరం, ఆగస్టు 16, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల మద్దులపల్లి గ్రామానికి చెందిన అట్కూరి మోహన్ వయస్సు 25 కౌలు చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు. 2016 సంవత్సరంలో మోహన్ భార్య శైలజ గ్రామమైన బస్వాపూర్‌లో 3 ఎకరాలు మద్దులపల్లిలో 2 ఎకరాల వీస్తీర్ణంలో పత్తి సాగు చేయగా అధిక వర్షాలతో పత్తి సాగు చేయగా అధిక వర్షాలతో పంట నష్టం జరగగా 2,50,000 రూపాయల అప్పు కాగా అప్పు తీర్చే మార్గం లేక 2018లో వారి అత్తగారి గ్రామం బస్వపూర్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులు ఆత్మహత్య చేసుకున్న కుంటుబాలను ఆదుకోవడం కోసం 194 జీఓ ప్రవేశ పెట్టినప్పటికి ఎలాంటి సహాయం అందలేదు విషయం తెలుసుకున్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య రైతు స్వరాజ్య వేదిక. అనుబంధ సంస్థ అయినటువంటి ఐఫర్ ఫార్మర్స్(అమెరికా)ద్వారా మృతుడి కుటుంబానికి 40,000 రూపాయల విలువ గల మేకలను శుక్రవారం రోజున అందించారు. అనంతరం రైతు స్వరాజ్య వేదిక సభ్యులు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న నిరుపేద కౌలు రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి మా సంస్థ ఎల్లప్పుడు ముందుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు చల్లగురుగుల సంజీవ్, బి. కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతం

కాళేశ్వరం, ఆగస్టు 16, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కాళేశ్వరం శ్రావణమాసంలో వచ్చే శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి ఆలయంలో అనుబంధ శ్రీ శుభానంద అమ్మవారి ఆలయం వద్ద ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామం నుండి సుమారు 80 మంది మహిళలు పాల్గొని అష్ట లక్ష్మిలలో ఒకటైన వరలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు దేవస్థానం తరుపున పూజ సామాగ్రి నైవేద్యం అందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

## తాళ్లపల్లి దామోదర్ గౌడ్‌ను సన్మానించిన జర్నలిస్టులు

రేగొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఓబీసీ స్టేట్ కో-ఆర్డినేటర్ తాళ్లపల్లి దామోదర్ గౌడ్‌ను జర్నలిస్టులు శాలువాతో సత్కరించారు. రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఓబీసీ స్టేట్ కోఆర్డినేటర్ గా నియమితులైన తాళ్లప్లి దామోదర్ గౌడ్‌ను భూపాలపల్లి జర్నలిస్టులు శాలువాత సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎడ్ల సంతోష్, సామంతుల శ్యామ్, అంబాల సంపత్, వడ్లూరి సతీష్, బండి కమలాకర్, రాపర్తి పవన్, రొంటెల శంకర్, మంతెన మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కులగణన ప్రారంభించాలి

మొగుళ్ళపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త



బీసీలు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ ముందుకు రావడం చాలా హర్షించదగ్గ విషయమనీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. కులగణనపై రాహుల్ గాంధీ మొదటి నుంచి సానుకూలంగా ఉన్నారని, రాహుల్ గాంధీ ఆదేశాలతోనైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కదిలి వచ్చి వెంటనే కులగణన ప్రారంభించాలని, కామారెడ్డి డిక్లరేష్ ప్రకాం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీలకతీతంగా, కులాల కతీతంగా బీసీలందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు

**-అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు**

**-మహిళల వాయినాల సమర్పణ**

గణపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త



శ్రావణ మాస పవిత్ర పర్వదినం సందర్భంగా శుక్రవారం వరలక్ష్మీవ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు అమ్మవారిని పసుపుతో గౌరీ మాతగా తయారు చేసి మంటపాలలో అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేసి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం నైవేద్యాలు సమర్పించి మహిళలు ఒకరికొకరు వాయినాలను సమర్పించుకున్నారు. మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ దూడపాక శోభ శంకర్ దంపతులు ప్రతి యేడు వరలక్ష్మి వ్రతం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. వరలక్ష్మి పూజా కార్యక్రమాలను వేద పండితులు హనుమాన్ దేవాలయ ప్రధాన అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు నిర్వహించారు.

## చికిత్స నిమిత్తం ఎల్‌ఓసీ అందజేత

**-మంత్రి శ్రీధర్‌బాబు కృతజ్ఞతలు తెలిపిన రంజిత్ కుటుంబ సభ్యులు**

కాటారం, ఆగస్టు 16, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరిఉ శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం దామెరకుంట గ్రామానికి చెందిన జంజర్ల రంజిత్‌కి రూ. 1,75,000 వేల ఎల్‌ఓసీ మంజూరు చేసి ఇప్పించారు. మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం దామెరకుంట గ్రామానికి చెందిన జంజర్ల రంజిత్‌కు డిస్క్ సమస్యకి సంబంధించిన (1,75,000 ఎల్‌ఓసి) నిమ్స్ ఆసుపత్రిలోఅనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1లక్ష75వేల ఎల్‌ఓసీ మంజూరు చేయించి వారిక హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఒక లక్ష 75వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహాముత్తారం**

## స్వామివారి ఆలయంలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు

కాళేశ్వరం, ఆగస్టు 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో భూపాలపల్లి జిల్లా కోర్టు జడ్జి నారాయణ బాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు వారికి ప్రధాన రాజ గోపురం నుండి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేక కార్యక్రమాలు అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అర్చకులు, వేదపండితులు జడ్జి దంపతులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశరు. సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, స్వామివారి శేష వస్త్రములు సమర్పించారు. వారి వెంట కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ ఉన్నారు.

## హ్యాట్సాఫ్ కాటారం సిఐ

**-ఆపదలో ఆదుకున్న కాటారం సిఐ నాగార్జున రావు**

**-క్షతగాత్రున్ని దగ్గరుండి చికిత్స చేపించిన సిఐ**

**-సిఐ సేవలను కొనియాడుతున్న ప్రజలు**

కాటారం, ఆగస్టు 16, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలంకు చెందిన అంగజాల శ్రీకాంత్ అనే వ్యక్తి రోడ్ వర్క్ సుధాకర్ అండ్ కో-కంపెనీలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహించుకొని కాటారం గ్రామం నుండి మహాదేవపూర్‌కు వెళ్ళే మార్గ మధ్యలో గొర్రెలు అడ్డం రావడం వల్ల అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాలు కాగా విధి నిర్వహణలో భాగంగా అదే సమయంలో అటుగా వెళుతున్నా కాటారం సిఐ ఈ.నాగార్జున రావు శ్రీకాంత్‌ని మహాదేవపూర్‌లోని ఆసుపత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స చేయించారు. ప్రమాద సమయంలో వెనువెంటనే స్పందించి క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన కాటారం సిఐ నాగార్జున రావుకు పలువురు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు పనుల ప్రారంభం

చిట్యాల, ఆగస్టు 16, ప్రభాతవార్త



మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గతంలో ఇక్కడ ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు సాంకేతిక లోపంతో నిలిచిపోయాయి. వాటిని పునఃప్రారంభించడానికి ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి సీసీ కెమెరాల ప్రాధాన్యతపై వ్యాపారస్తులతో చర్చించారు. ఎట్టకేలకు పనులు ప్రారంభించడంతో వ్యాపారస్తులు స్థానిక ప్రజలు పోలీసుల సేవలపై ప్రశంసలు గుప్పిస్తున్నారు. కార్యక్రమంలో కెమెరాల కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రేగులగూడెం ఏఈఓగా అస్మా

కాటారం, ఆగస్టు 16, ప్రభాతవార్త



కాటారం మండలంలోని రేగులగూడెం ఏఈఓగా మహమ్మద్ అస్మ నియమితులయ్యారు. మహాముత్తారం మండలం బోర్లగూడెం క్లస్టర్ ఏఈఓగా విధులు నిర్వర్తించిన అస్మ సాధారణ బదిలిల్లో భాగంగా కాటారం మండలం రేగులగూడెంకు బదిలీ అయ్యారు. ఈ మేరకు అగ్రికల్చర్ డైరెక్టర్ డాక్టర్ బి. గోపాల్ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.

# బిసిల వాటా పోరాటంలో బిసి న్యాయవాదులు ముందుండాలి

**-హన్మకొండలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఐఎల్‌పిఎ నాయకులు**



*హన్మకొండ జిల్లా బ్యూరో- ప్రభాతవార్త*

సకల సాయాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బీసీల వాటా సాధన పోరాటంలో బిసి న్యాయవాదులు ముందుండాలని ఐఎల్‌పిఎ రాష్ట్ర నాయకులు పొన్నం దేవరాజ్ గౌడ్ అన్నారు. బిసి హక్కుల సాధన ఉద్యమంలో బిసి న్యాయవాదులను భాగస్వాములను చేయడం కోసం ఈ నెల 25న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర స్థాయి బిసి న్యాయవాదుల సదస్సు ను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని హన్మకొండ బార్ అసోసియేషన్‌లో హన్మకొండ బార్ ప్రధాన కార్యదర్శి లడే రమేష్ అధ్యక్షతన జరిగిన శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75ఏండ్లు దాటినా 60శాతం పైగా జనాభా కలిగిన బిసి ప్రజలకు ఇంకా న్యాయం జరగడం లేదని, బ్రిటిష్ కాలంలో జరిగిన జనగణన తర్వాత ఇప్పటికీ జనగణన జరగలేదని, కుల జనగణన కోసం రాహుల్ గాంధీ పార్లమెంటులో డిమాండ్ చేస్తున్నప్పటికీ ఆ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో కుల జనగణన చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పులి సత్యనారాయణ, దయాల సుధాకర్, జంగా స్వప్న, రమాదేవి, రంజిత్ గౌడ్, ఐఎల్‌పిఎ రాష్ట్ర నాయకులు మాధవ కృష్ణ, సాయిని నరేందర్, నరహరి, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జంగా స్వప్న, కార్యనిర్వాహక సభ్యురాలు రమాదేవి, మాజీ ప్రధాన కార్యదర్శి గునిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళలపై కేటీఆర్ వాఖ్యలు సిగ్గుచేటు

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**

*శాయంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త*



రాష్ట్ర మహిళలపై కేటిఆర్ చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఆధ్వర్యంలో కేటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటే, ఓరువలేని కేటిఆర్ మహిళలపై చేసిన అనుచిత వాఖ్యలు సరికాదని రాష్ట్ర మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని మండిపడ్డారు. ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా తన ప్రవర్తనలో మార్పు లేదని అహంతో వెటకారంగా మాట్లాడితే మహిళలు తరిమికొడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వైనాల కుమారస్వామి, చిందం రవి, రేణకుంట్ల సదయ్య, దూబాసి కృష్ణమూర్తి, రగుపతిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, డిటిరెడ్డి, మారపెల్లి రవీందర్, రవిపాల్, రాజు, కట్టయ్య, పత్తి శ్రీను, చిరంజీవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# 22 నుండి సిపిఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

*హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:*




భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ పమావేశాలు ఈ నెల 22 నుండి 24వరకు మూడు రోజుల పాటు హన్మకొండలో జరుగనున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు తెలిపారు. శుక్రవారం హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చారిత్రక నగరం హన్మకొండలోని హరిత కాకతీయ హోటల్ వేదికగా ఈ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి డి.రాజా, జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, మాజీ ఎంపి అజీజ్ పాషా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, నేదునూరి జ్యోతి, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడికి ఆర్థిక సహాయం

*శాయంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త*

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ విలేఖరి రంగు శ్రీధర్ తల్లి రంగు చెన్నమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో పరమపదించారు. తోటి ప్రెస్ మిత్రులు ఆ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గన్ను సంతోష్ కుమార్, మిత్రులు కొడిమాల రాజేందర్, బంక ప్రవీణ్, తుడుం రవీందర్, కొత్తపల్లి నవీన్, తుడుం రాజు, నర్సయ్య పాల్గొన్నారు.



# గ్రామాలకు రెవెన్యూ అధికారులను నియమించాలి

*పర్వతగిరి, ఆగస్టు16, ప్రభాతవార్త*



ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారితో పాటు రెవెన్యూ అసిస్టెంట్‌ను నియమించాలని తెలంగాణ రెవెన్యూ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు భూక్య కస్నా నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్ణయంతో విఆర్ఓ, వీఆర్ఏలను ఇతర శాఖలకు పంపించాలని దీంతో రెవెన్యూ శాఖలో పనులు ముందుకు సాగడం లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారిని రెవెన్యూ గ్రామానికి ఇక అధికారి చొప్పున నియమించాలని కోరారు.

# వడ్లకొండలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

*పర్వతగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త*



వడ్లకొండలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక ఎంపీడివో మాలోతు శంకర్ నాయక్ అతిథిగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రత గురించి తెలుపుతూ ఇంటి వద్ద ఉన్న పాత గోళాలు పాత టైర్లు కొబ్బరి బోండాలలో నీరు నిల్వ ఉండకూడదని తెలుపుతూ నిల్వ ఉన్న నీటి ద్వారా వచ్చే జ్వరాఉ జబ్బుల యొక్క వివరాలు తెలిపి నిల్వ ఉన్న నీటి ద్వరా దోమల వ్యాప్తి జరిగి మలేరియా ఫైలేరియా డెంగ్యూ జబ్బులకు గురవుతారని తెలిపారు. కావున నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో మాలోతు శంకన్ నాయక్, ఏపీవో సుశీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సునీల్, ఈసీ రాజు, ఆశ కార్యకర్త వల్లందాస్ లక్ష్మీ పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ సంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి

*పర్వతగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త*



ఈ నెల 18న వర్ధన్నపేటలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రతినిధుల సమావేశాన్ని జయప్రదం చేయాలని జన్ను నర్సయ్య ఈ నెల 18వ తేదిన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని తక్షశీల జూనియర్ కాలేజిలో ఆదివారం రోజు 10గంటలకు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రతినిధుల సమావేశాన్ని జయప్రదం చేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్, జిల్లా కార్యదర్శి తాటికాయల వివేక్ పాల్గొన్నారు.

# కేటీరామారావు దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

*పర్వతగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త*



పర్వతగిరి మండల కేంద్రంలో కేటిరామారావు దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. రాష్ట్ర మహిళలపై అనిచివేత వాఖ్యలపై కేటిఆర్ ఈ రాష్ట్ర మహిళలకు బేషరుతగా క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో మహిళలు చైన్యవంతులు అవుతా ఉంటే బీహారి సన్యాసులను మింగుడు పడటం లేదని శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సువార్త మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి మహిళలు అనేక రంగాల్లో నిలబడ్డారని గత ప్రభుత్వం మహిళలను పట్టించుకోలేదని సువార్త అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సునీల్‌రావు, బీసీ సెల్ నాయకులు కంటెం సుధాకర్, మైనార్టీ సెల్ మహిళా నాయకురాలు సుల్తానా, వివిధ హోదలో ఉన్న మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఐని కలిసిన రెడ్డి సంఘం నాయకులు

*హసన్ పర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన హసన్ పర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేరాలును హసన్ పర్తి మండల రెడ్డి సంఘం నాయకులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో హసన్ పర్తి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పెసరు శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వీసం సురేందర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పెసరు శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వీసం రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పాడి మల్లారెడ్డి, మండల కార్యదర్శి పెద్ది మల్లారెడ్డి, టిఆర్‌కె రెడ్డి, ఎర్రగట్టు గుట్ట దేవస్థానం కమిటీ డైరెక్టర్ కనపర్తి రాజు, నేదునూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్ట్ ఫోరం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

పరకాల, ఆగస్టు 16, ప్రభాతవార్త

మాదిగ జర్నలిస్టు ఫోరం మహాసభ పోస్టర్‌ను పరకాల సిఐ క్రాంతికుమార్



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎంజెఎఫ్ రాష్ట్ర నాయకుడు పెండ్యాల సుమన్ మాట్లాడుతూ మాదిగ ఉపకులాల జర్నలిస్టుల ప్రథమ మహాసభ ఆగస్టు 21న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నారని ఇట్టి సభను మాదిగ జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మాదిగ జర్నలిస్టులు ఐక్యత గా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం జాతి ప్రయోజనాల కోసం పోరాటం చేయాలని అన్నారు. పరకాల నియోజకవర్గంలో ఎంతో కాలంగా జర్నలిస్టులుగా కొనసాగుతున్న తమకు ఇంటి స్థలాలు లేదా ప్రత్యేక ఇండ్లు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా హెల్త్ కార్డులు అక్రిడేషన్ కార్డులు ఇప్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా నాయకులు కోడెపాక భాస్కర్, ఒంటేరు రమేష్, చంద్ర ఏకు రవికుమార్, సిలువేరు రాజు, బొచ్చు శ్రీను, మడికొండ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రతినిధుల సమావేశం

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు మాట్లాడుతూ.. తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలో ఆగస్టు 18న రాష్ట్ర ప్రతినిధుల సమావేశం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరుకావాలని ఈ సందర్భంగా అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని రాష్ట్రంలో మరింత బలోపేతం చేయడానికి జిల్లా స్థాయి, మండల స్థాయి కమిటీల పునర్నిర్మాణం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబాల ఆనంద్, మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజ్, భవన నిర్మాణ కార్మిక సంఘం రేణిగుంట్ల సాంబయ్య, ఎర్ర ప్రకాష్, అంబాల రాజమౌళి, బోయినపల్లి స్వామిరావు తదితరులు పాల్గొన్నారు.

## నాచినపల్లి సీతారామచంద్ర ఆలయంలో వరలక్ష్మీ వత్రం పూజలు

దుగ్గొండి, ఆగస్టు 16, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామంలోని సీతారామస్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం పూజలు శ్రావణ మాసం సందర్భంగా అంగరంగావైభవంగా పూజలు మహిళలు చేశారు. పిల్లాపాపలు చల్లాంగా ఉండాలని మహిళలు కుంకుమ పసుపు పూలు పండ్లు తమలపాకులతో పూజలు చేశారు. అనంతరం హోమాలు కాల్చారు. ఈ కార్యక్రమంలో పూజరులు రమేష్‌మూర్తి, నాగేంద్ర స్వామి, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే శాఖ పరమైన చర్యలు

-ఎస్సై గోదారి రాజకుమార్



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:** మండల కేంద్రంలో ఎస్సై గోదారి రాజకుమార్ ఆధ్వర్యంలో మద్యం తాగి వాహనాలను నడుపుతున్న వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదలు ఎక్కువ జరుగుతున్న క్రమంలో వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించకూడదని వారన్నారు. అలాంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసు కుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోదావరి రాజ కుమార్‌తో పాటు కానిస్టేబుల్‌లు కృష్ణమోహన్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు ఉపాధిహామి పనులపై ప్రజావేదిక

పరకాల, ఆగస్టు 16, ప్రభాతవార్త



పరకాల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధిహామి పనులపై తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో పెద్ది అంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మాతాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికకు హాజరై ఉపాధి సిబ్బంది అందరు హాజరు కావాలని తెలిపారు. మండలంలోని 10 గ్రామాలకు సంబంధించి రికార్డుల ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు జరిగిన ఉపాధిహామి పనులపూ సామాజిక తనిఖీ బృందము పరిశీలన చేస్తున్నారని అన్నారు. మండలములో చేపట్టిన పనులు, వేతన చెల్లింపులపై శనివారం 10 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## నెక్కొండలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

-ఆలయంలో శ్రావణ సందడి



**నెక్కొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త** నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు కన్నుల పండువగా సాగాయి. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే రెండవ శుక్రవారం రోజునా ఈ ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో ఆలయంలో కొలువుదీరిన దేవత మూర్తులకు విశేష పూజలు జరిపిన అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో మహిళలు పాల్గొన్నారు. హరిద్ర గణపతి గౌరీదేవిని ఆర్పించి కోరిన కోరికలు తీర్చే వరలక్ష్మీ అమ్మవారిని శ్రీ సూక్త విధానంలో కొలిచారు. సౌభాగ్యాన్ని ప్రసాదిస్తూ తమ కుటుంబ సభ్యులను చల్లగా చూడాలంటూ అమ్మవారిని వేడుకున్నారు. కథ విని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నరు. సకల దేవత స్వరూపమైన గోమాతకు కూడా పూజలు జరిపి ఆహారం అందించారు. వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రీ, శ్రీరామలింగేశ్వర సేవా సమితి సభ్యులు శేష పవనాచార్యులు, కిషన్, గన్ను సత్యం, వరప్రసాద్ శర్మ, సహజల్ యోధన్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## కోలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలి

-సీఐటీయూ జిల్లా కమిటీ డిమాండ్



**ప్రభాతవార్త-బాలనముద్రం:** కోలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. కోల్‌కత్తా ఆర్‌జికార్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ మరియు హాస్పిటల్‌లో సీనియర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ స్టూడెంట్‌ను అమానుషంగా అత్యాచారం, హత్య చేసి పొట్టనబెట్టుకున్నారు. 36 గంటలపాటు నిర్విరామంగా డ్యూటీ చేసి విశ్రాంతి కోసం వెళ్లిన అమెపై హత్యాచారం చేసి చంపేశారన్నారు. సామూహిక అత్యాచారం, కృరమైన హత్యగా పోస్ట్ మార్టం రిపోర్టులో వెల్లడైనా ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించకుండా చోద్యం చేస్తుందన్నారు. పై దుర్గటన దురాగతానికి గురైనా ఒక్క వైధ్యార్థినిదే కాదు, నేడు దేశం అంతటా పిజి స్టూడెంట్స్, మెడికల్ స్టూడెంట్స్, జూనియర్ డాక్టర్లు అనుభవిస్తున్న దుర్మార్గ పరిస్థితులను తెలియ జేస్తుందన్నారు. పెద్ద పెద్ద హాస్పిటల్లలో కూడా డాక్టర్లకు అవసరమైన విశ్రాంతి గదులు ఉండటం లేదన్నారు. పేషెంట్లకు తగినట్టుగా డాక్టర్లను, ప్యారామెడికల్ సిబ్బందిని ప్రభుత్వం నియమించదు అన్నారు. దీని వలన జూనియర్ డాక్టర్లు 24 గంటలు, 36గంటల పాటు అధిక పని గంటలు పనిచేయాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ మహిళా డాక్టర్లు, మహిళా ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలేవీ తీసుకోవడం లేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## భక్తిశ్రద్దలతో వరలక్ష్మీవ్రతం వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



చెన్నారావుపేటలో శుక్రవారం వరలక్ష్మీవ్రతం వేడుకలను ప్రజలు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని రెండవ శుక్రవారం ను ఎంతో విశిష్టతగా చాటుకుంటుంది. శ్రావణ శుక్రవారంగా పేరు గాంచిన రోజును హుఖ్యంగా మహిళలు ఎంతో పవిత్రంగా భావిస్తుంటారు. ఇందులో భాగంగానే ఉదయం నుండే భక్తులు స్థానిక సిద్దేశ్వరా లయానికి తరలివచ్చారు. ఇందుకు కావలసిన పూజా సామాగ్రితో తరళివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. పాడిపంటలు పిల్లాపాపలు కుటుంబ సభ్యులంతా సల్లంగా ఉండాలని వేడుకున్నారు. అలాగే సంపూర్ణ ఆరోగ్యం మనశ్శాంతి ఏకాగ్రత కలగాలంటూ వారంతా భగవంతున్ని వేడుకున్నారు. ఆలయ పూజారి భిక్షపతి శాస్త్రీ, సాయిశ్రాస్త్రీ, గణేష్‌ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

దేవరకొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన దేవరకొండ, నేరడుగొమ్ము మండలాలకు చెందిన 142 మంది లబ్దిదారులకు రూ. 42లక్షల విలువల గల చెక్కులను అందజేశారు. పార్టీలకు అతీతంగా సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం
వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# గొత్తి కోయలపై అంత నిర్లక్ష్యమెందుకో....?



అంగన్‌వాడీ పిల్లలను బాగా చూసుకోండి
లవ్వాల గొత్తిల ఆరోగ్యంపై ఆరా
పనులు దొరకవు,ఒకొక్కరికి రెండెరకాలు సాగువుతాయి
త్రాగునీరు లేక వాగునీటినే వాడుతున్నామని వెళ్లడి
కరెంటు లేక చీకట్లో మగ్గుతున్నామని ఆవేదన
దోమలుబాగా ఉన్నాయి
వైద్య శిబిరాలు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించిన కలెక్టర్

మేడారం, ఆగస్టు 16, ప్రభాతవార్త: గొత్తికోయల ఆరోగ్యంపై అంత నిర్లక్ష్యం ఎందుక అని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులపై మండి పడ్డారు. ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన లవ్వాల గ్రామం సమస్యల పై నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నట్లు అర్జీ పెట్టుకున్నట్లు తెలిసింది. అర్జీల పరిశీలనలో లవ్వాల సమస్యలు బయ పడ్డాయి. దీనిని పరిశీలించగా సమస్యలతో సతమతమవుతున్నామని అధికారులు ఎవరూ పట్టించు కోవడం లేదనే ఫిర్యాదుతో జిల్లా కలెక్టర్ ఆ గ్రామాన్ని సంద ర్శించారు. వాహనం దిగగానే గొత్తి కోయలంతా అక్కడికి చేరుకొని సమస్యలు అడిగారు. రోడ్లు లేక అవస్థలు పడుతున్నారా, క రెంటు చీకట్లో ఉంటు న్నారా, సోలార్ లైట్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. వాగునీరు త్రాగ వద్దని, వాటి ద్వారానే ఎక్కువ వ్యాధులు వస్తాయని కలెక్టర్ సూచించారు. ఇక్కడ దోమలు బాగా ఉన్నాయి. జ్వరాలు వస్తున్నాయా, వైద్యులు వచ్చి శిబిరం ఏర్పాటు చేశారా అని అడిగితే ఇప్పటి వరకు రాలేదని కలెక్టర్‌కు సమాధానం ఇచ్చారు. అక్కడి నుండి ఆయన గ్రామస్తులతో కలిసి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు.గదిలో కూర్చున్న పిల్లలతో మాట్లాడారు. ఈ విధంగా ఉన్నారు? కేంద్రానికి రోజు వస్తున్నారా అని పిల్లలను అడగ్గా, అవును అని



సమాధానం ఇచ్చారు. బయటకు వచ్చి గ్రామస్తులతో, అంగన్‌వాడీ టీచర్లతో సరుకులు ఇస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు సరైన ఆహారం పెడితే ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. గూడెం వాసులు అంతా ఆరోగ్యం గానే ఉన్నారా అని ప్రశ్నించారు. వైద్యులు ఈ గూడెంను సందర్శించక పోవడం ఏమిటి, అధికారులకు అంత నిర్లక్ష్యం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కుండ పోత వర్షం...అంతా వరద మయం






వర్షంతో రోడ్డు కనబడక జలగలంచ వద్ద ఆగిన బస్సు
మిరపనారు మడుల్లో నీళ్లు నిలిచి పాడయ్యాయి.
ఇండ్ల చుట్టూ వరద చేరి ఇబ్బందులు పడిన జనం
కొన్ని గ్రామాల్లో రోడ్డు కోతకు గురై అవస్థలు
వర్షాన్ని పట్టించుకోకుండా పత్తాలేని అధికారులు

మేడారం, ఆగస్టు 16, ప్రభాతవార్త: ఉన్నట్లుండి ములుగు ఏజెన్సీలో కుండ పోతగా వర్షం కురిసింది. ఇళ్లలోని ప్రజలు బయటకు వెళ్లలేని విధంగా మారింది. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ప్రారంభమైన వర్షం జిల్లా వ్యాప్తంగా కురిసిన ఈ వర్షానికి వాగులు, వంకలు, తోగులు పొంగి పొర్లాయి. మండల కేంద్రంలో వరద నీరు మోకాళ్ల లోతున ప్రవ హించింది. తాడ్వాయిలోని రోడ్డు వెంట నీరు పొంగి ఇండ్ల చుట్టు వరద చేరింది. రోడ్డుకు కోతకు గురై గుంతలు ఏర్పాడ్డాయి. కాటాపురం ఏరియాలో చాలా మంది రైతులు మిరప నారు పోసుకున్నారు. ఈ వర్షానికి మిరప మడుల్లో వరద చేరడంతో నారంతా పాడైందని రైతులు లబోదిబో మంటు న్నారు. ఇదిలా ఉండగా, తాడ్వాయి సమీపంలోని జలగలంచ వద్ద ఆడవిలో ఆర్టీసి బస్సు నిలిచిపోయింది. పస్ర నుండి ప్రయాణికులతో వస్తున్న బస్సు జలగలంచకు రాగానే కుండ పోత వర్షం వచ్చింది. రోడ్డు కనిపించక పోవడంతో డ్రైవర్ బస్సును నిలిపివేశారు. గంటన్నర సమయం పాటు ప్రయాణికులు అవస్థలు పడ్డారు. అనంతరం బస్సు బయలు దేరి ఏటూర్ నాగారం వెళ్లింది.ఈ కుండ పోత వర్షానికి ప్రయాణికులు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఈ వర్షం కారణంగా పలు గ్రామాల్లో రోడ్లు కోతకు గురయ్యాయి. ఈ విషయాన్ని అ ధికారులు మాత్రం పట్టించుకోకుండా ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాలను సందర్శించి వర్షానికి నష్ట పోయిన రైతులను, పాడైన రోడ్లును గుర్తించి ప్రయాణం సక్రమంగా సాగేందుకు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు

గోవిందరావుపేట, ప్రభాతవార్త : గోవిందరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం నాడు వందన పాఠశాల యందు బాల బాలికలచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెల్చుకున్నారని వందన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. సంతోష్ అన్నారు. వందన స్కూల్ యందు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రకృతిలో చెట్ల వలన కలిగేటువంటి ఉపయోగాలను తెలియపరుస్తూ చేసిన నాటికలో డ్రగ్స్ తీసుకోవడం వలన యువత ఎలా చెడు మార్గంలోకి వెళుతున్నారు. దానివలన ఎదురవుతున్న సమస్యలను కంటికి కట్టినట్లు దృశ్య రూపకంలో విద్యార్థులచే ప్రదర్శింప చేసినారు. సందేశాత్మక నాటికలలో నటించి అత్యుత్తమ ప్రతిభ కనబడిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేసిన పాఠశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయుడు సామాజిక స్పృహతో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి పిల్లలో ఉన్న ప్రతిభను బయటకి తీసిన పాఠశాల యాజమాన్యంను ప్రధానోపాధ్యాయుడుని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రావణి రోజా పాఠశాల యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మహిళలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనిక్కి తీసుకోవాలి: సుష్మరెడ్డి

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పి.సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేటీఆర్ మహిళలపై అసభ్యకర పదా జలముతో మాట్లాడడం సరికాదని, ఆ మాటలను వెనక్కి తీసు కోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని సంక్షేమ పథకాలను ప్రజలకు నెరవేరుచున్న క్రమంలో ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులపై నిందాలు వేయడం బీఆర్ఎస్ పార్టీకే చెల్లుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు సుష్మారెడ్డితో పాటు మాజీ మండల అధ్యక్షులు సంతాజీ, పొన్నం యువసేన మండల అధ్యక్షులు తంగెళ్లపల్లి రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు అక్తార్ అలీ, డాక్టర్ రమేష్ బాబు, కూరగాయల సూరమ్మ, కర్లపల్లి నర్సమ్మ, కడారి లచ్చమ్మ, మండల కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్, ఎడ్ల మహేందర్ రెడ్డి, కడారి రాజేందర్, శ్రీకాంత్, ఈర రమేష్, అనిల్ పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలున్ని కుటుంబ సభ్యులకు అప్పగించిన ఆర్టీసి సిబ్బంది



ప్రభాతవార్త- బాలసముద్రం: హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ జియాద్ అను ఏడు సంవత్సరముల బాలుడు మామునూరు సమీపం లోని పెన్షన్‌పూర్ దగ్గర ఉన్న అరబ్బీ స్కూల్‌లో రెండవ తరగతి చదువు కుంటున్నాడు. గత మూడు రోజుల క్రితం ఆ స్కూల్ హాస్టల్‌లో జాయిన్ అయినట్లు తను హాస్టల్‌లో ఉండలేక తన తల్లిదండ్రుల దగ్గరికి హైదరాబాద్ వేళదామని అనుకుంటూ హాస్టల్లోకి ఎవరికి చెప్పకుండా తను తప్పించుకొని బయటకు వచ్చానని, ఎటు వెళ్లలో తెలియని సమీపంలో ఒక ఆటో డ్రైవర్ హన్మకొండ బస్టాండ్‌లో తనను దించి వేయడం జరిగిందని తెలిపారు. బస్టాండ్‌లో ఆ పిల్లవాడు ఏడుస్తూ ఉండటంతో అక్కడే ఉన్న ఆర్టీసి సెక్యూరిటీ సిబ్బంది పిల్లవాడు ఏడుస్తూ చూసి వివరాలు తీసుకొని ఆ పిల్లవాడిని బస్టాండ్‌లోని కంట్రోల్ రూమ్‌లో అప్పచెప్పడం జరిగింది. అదే సమయంలో బస్టాండ్‌లో డ్యూటి చేస్తున్న ఆర్టీసి కంట్రోలర్ బషీరుద్దీన్ ఆ పిల్లవాడి ద్వారా తల్లిదండ్రుల వివరాలు తీసుకొని వారి ఆచూకి కోసం తను ముస్లిం అవడంతో ఆ బాలుడు చెప్పిన వివరాలు ప్రకారం హైదరాబాద్‌లో అదే ప్రాంతంలో ఉన్న తన బామ్మర్దికి ఫోన్ ద్వారా తెలియజేసి ఆ పిల్లవాడి తల్లిదండ్రుల ఆచూకీ తెలుసుకోమనగా వెంటనే అతను ఆ పిల్లవాడి తల్లిదండ్రులకు ఇంటిమేషన్ ఇచ్చి ఆ బాలుడుతో మాట్లాడించడం జరిగింది. వెంటనే ఆ బాలుడి తండ్రి తన బావమరిది అక్బర్ మండి బజార్‌లో ఉన్నాడని వెంటనే అతనికి సమాచారం అందించి ఆర్టీసి బస్టాండు వద్దకు పంపించడంతో పిల్లవాడి మేనమామ అక్బర్ హనుమకొండ బస్టాండ్ రావడంతో జరిగింది. ఆర్టీసి అధికారులు ఆ పిల్లవాడి మేనమామ పూర్తి వివరాలు తీసుకొని ఆ పిల్లవాడి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా మాట్లాడి పూర్తి వివరాలు తీసుకొని ఆ పిల్లవాడి అతని తల్లిదండ్రుల ఆదేశం ప్రకారం వరంగల్‌నుండి బజార్‌కి చెందిన మేనమామ అక్బర్‌కు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ 1 డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు, వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న, ఎస్‌టిఐ ఏపీ కుమార్, బస్టాండ్ స్టేషన్ మేనేజర్ నిర్మల, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ బాసాని రవితో పాటు బస్టాండ్‌లోని సూపర్వైజర్లు, కంట్రోలర్లు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న మొక్కలు... పట్టించుకోని గ్రామపంచాయతీ

చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త
నాటిన మొక్కలు ఎండుతున్న గ్రామపంచాయతీ మాత్రం పట్టిచుకోవడం లేదని మండలంలోని శంకరంతండావాసులు వాపోతున్నారు. ఉపాధిహామి పథకంలో భాగంగా ఎవెన్యూ ప్లాంటేషన్ కింద మండలంలోని శంకరంతండా గ్రామంలో శంకరంతండా గ్రామం నుండి బాపునగర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి(బీటీ రోడ్డు)కు ఇరువైపుల గత పది రోజుల క్రితం మొక్కలను నాటారు. రోడ్డు సెంటర్ నుండి 5 మీటర్ల దూరంలో మొక్కలను నాటాల్సి ఉండగా రోడ్డుకు ఆనుకొని అతి సమీపంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రమీల మొక్కలను నాటించారని బీఆర్ఎస్ గ్రామ నాయకులు భూక్య శ్రీనివాస్‌నాయక్ తండావాసులు ఆరోపిస్తున్నారు. అంతేకక నాటిన మొక్కలను పశువులు మేయకుండా ఉండేందుకు సంరక్షణగా మొక్కల చుట్టూ కంచెలను ఏర్పాటు చేయకుండా వదిలేశారన్నారు. నీళ్లు పోయించక పోవడంతో మొక్కలు మొత్తం ఎడిపోతున్నాయన్నారు. అంతేకాక ఇళ్లలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయిందని గత 12 రోజులుగా గ్రామంలో చెత్త పేరుకుపోయిందన్నారు. పంచాయతీ కార్యదర్శిని అడిగితే పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రోడ్డుకు దూరంగా మొక్కలను నాటించి వాటి చుట్టూ రక్షణగా కంచెలను ఏర్పాటు చేసి మొక్కలను నాటి అందిస్తూ కాపాడాలని తండావాసులు డిమాండ్ చేస్తున్నారు.





# అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ప్రభాతవార్త కన్నాయిగూడెం
కన్నాయిగూడెం మండలంలోని ఐలాపూర్ గ్రామపంచాయితిని ములుగు అడిషనల్ కలెక్టర్ పి శ్రీజ ఆకస్మికంగా తనిఖీచేసారు. చిన్నబోయినపల్లి గ్రామం నుండి దోడ్ల, కొండాయి మీదుగా ద్విచక్ర వాహనం,వీలులేని సందర్భంలో కాలినడక ద్వారా వాగులు,వంకలు దాటూతు ఐలాపూర్ గ్రామన్ని చేరుకున్నారు.గ్రామంలో తిరుగుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలోని పనులను గ్రామంలోని వివిధ రకాల అభివృద్ధి పనులను పరిశీలించారు. ఐలాపూంలో గల గిరిజన ఆశ్రమపాఠశాలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయితి రికార్డులను,సిబ్బంది పనితీరును తనిఖీ చేసారు. గ్రామంలోని సమస్యలను అగ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు పరిస్థితులను, విద్యుత్ సమస్యనుగ్రామస్తులు కలెక్టర్‌శ్రీజకు తెలిపారు. త్వరలోనే గ్రామసమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

## మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ములుగు జిల్లా, ప్రభాతవార్త :
శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇందిరా మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా పలురకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్స హించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వాలంబనకుసహకరించడం మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నారు. మహిళలు వ్యాపారం ప్రారంభించే ముందు తమ వద్ద ఉత్పత్తిఅయ్యే వస్తువుల మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యాపార రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. డిమాండ్ ప్రతిపాదికన ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వాలంబన కోసం పౌల్ట్రీ ఫారాలు, పాడి పశువుల యూనిట్లు కోళ్లఫారాలు మిల్క్ పార్లర్లు, చేపల విక్రయ కేంద్రాలు, మైక్రో ఎంటర్‌ప్రైజెస్, స్టిచ్చింగ్ సెంటర్, మీసేవ, ఈవెంట్ మేనేజ్‌మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, హైరింగ్ సెంటర్, కామన్ ప్రాసెసింగ్ సెంటర్స్ వంటి 14 యూనిట్లను స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకొనుటకు అవగాహన కల్పించి ఈ సెక్టార్లలో జీవనోపాధి కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇ.శ్రీజ, డిఆర్డీవో సంపత్‌రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ జయ ప్రకాశ్ సంబంధిత శాఖల అధికారులు అన్ని మండలాల డిపిఎం., ఏపీఎం, సీసీలు, వివోలు తదితరులు పాల్గొన్నారు.



# కేయూ సైన్స్ డీన్‌గా ఆచార్య హనుమంతు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 16 ప్రభాతవార్త :



కేయూ సైన్స్ విభాగాల డీన్‌గా రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య గుగులోతు హనుమంతును వైస్ ఛాన్సలర్ ఇన్‌చార్జి కరుణ వాకాటి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య మనుమంతు విశ్వవిద్యాలయంలో 22సంవత్సరాల బోధనా, పదిసంవత్సరాల పరిశోధన అనుభవం ఉన్న ఆచార్య హనుమంత్ విశ్వవిద్యాలయ వసతి గృహ సంచాలకులుగా, రసాయన శాస్త్ర విభాగ అధిపతిగా, పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా, యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్‌గా, యూనివర్శిటీ పీజీ కళాశాల, జనగామ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ప్రస్తుతం అకాడమిక్ ఆడిట్ డీన్‌గా ఉన్నారు. ఆచార్య హనుమంత్ ప్రస్తుత సైన్స్ విభాగాల డీన్ ఆచార్యపి.మల్లారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య హనుమంత్‌ను అభినందించారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

## డాక్టర్లు పేదప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి

## అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



బచ్చన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :
వైద్యులు పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ బచ్చన్నపేట మండలంలో పర్యటించి మండలకేంద్రంలోని కమ్యునిటీ హెల్త్‌సెంటర్‌ను సంబంధిత వైద్యాధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో డాక్టర్లు మానస, సృజన, ప్రసన్న, కృష్ణలకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రవీందర్‌ను ఆదేశించారు. అనంతరం మండలంలోని నారాయణపూర్‌ను సందర్శించి డెంగ్యూవ్యాధితో బాధపడుతున్న రోగిని పరామర్శించారు. అధైర్యపడవదనదని, తప్పనిసరిగా వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఫీవర్‌సర్వేపై వివరాలు అడిగి తెలుసుకుంటూ వైద్యం కొరకు ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లిన వారి పాజిటీవ్‌రోగుల వివరాలను తెప్పించుకుని పీహెచ్‌సీకి గానీ సబ్‌సెంటర్లకు గానీ అందచేయాలన్నారు. ఆస్పత్రిలో పరిసరాలు పరిశీలిస్తూ పరిశుభ్రతపై దృష్టిపెట్టాలని, ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులతో కలిసి సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలించారు. పాఠశాల గదిలోఫ్యాన్లను పరిశీలిస్తూ రెండు ఫ్యాన్లు ఉండడంతో అదనంగా మరో రెండు ఫ్యాన్లు ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు. మండల నోడల్ అధికారులు వసతిగృహాలను నిరంతరం పరిశీలించాలని అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలిస్తూ అవసరమైన వారికి వైద్యసదుపాయాలు కల్పించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ పర్యవేక్షకులు శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, డీజీసీఓ గౌసియాబేగం, మండల నోడల్ అధికారి వెంకటరెడ్డి, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ సమస్యలను పరిష్కరిస్తా

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త
మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఎంజెపి గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారేపల్లి క్రాంతి కుమార్ ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు.మండల కేంద్రంలోని ఎస్వీకేకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావుపూలే సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల 25 సంవత్సరాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్యే నిధులు 10కోట్ల నుండి 4కోట్ల 50లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు.అన్ని గురుకుల హాస్టళ్లు ఉండే విధంగా ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరిస్తానని అంతేకాకుండా భూపాలపల్లి నియోజకవర్గంలో ఉన్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవచూపుతానని,ప్రతి గురుకుల హాస్టల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.శాయంపేట మండలానికి అంబులెన్స్ కోసం ఎమ్మెల్యే నిధులు ఇచ్చినప్పటికీ అధికారుల జాప్యం వల్ల ఆలస్యమవుతుందని,వెంటనే ప్రతి సమస్యను పరిష్కారిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, మారేపల్లి విజయ్ కుమార్, మారపెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వాహణలో ఇద్దరు పవర్ డిస్ట్రిబ్యూషన్ అధికారులు సస్పెన్షన్

ప్రభాతవార్త– బాలసముద్రం:
విధి నిర్వహణలో అసభ్యకంగా వ్యవహరించిన ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసినట్లు నర్దరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఈహెచ్ఆర్డీఅండ్ ట్రెనింగ్ టి. మధుసూదన్ తెలిపారు. వార్త పత్రికల్లో వచ్చిన పలు కథనాల ఆధారంగా వరంగల్ సర్కిల్ పరిధిలోని ఏఈడిస్ట్రిబ్యూషన్ ఏ.జెమిల్స్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న యం.జ్యోతిర్మయినాథ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే గొర్రెకుంట సబ్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డీ. నరేష్‌ను కూడ సస్పెండ్ చేస్తూ వరంగల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.మధుసూదన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు.

## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహించే పరుగులో పాల్గొనండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ క్రైమ్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 18న మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న 4కె పరుగులో యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ఈ పరుగుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరంమై వరంగల్ నగరంలో పారిశ్రామిక అభివృద్ధితోపాటు, వివిధ వ్యాపార కేంద్రాల ఏర్పాటు వీటితో పాటు అతి త్వరితకాలంలో వరంగల్ ట్రై సిటి ఎడ్యూకేషన్ హబ్‌గా మారడంతో ట్రైసిటీ పరిధిలో పాఠశాలల చదువు మొదలుకొని వైద్య, ఇంజనీరింగ్ లాంటి ఉన్నత విద్య ఉపాధి అవకాశాల కోసం యువత వారి సొంత పూర్లను వదిలి వరంగల్‌కు చేరుకుంటున్నారు. కాని చేరిన యువత, విద్యార్థులు కొంత మంది వ్యక్తుల స్వార్థం కారణంగా యువతకు మత్తు పదార్థాలపై యువత, విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేది ఆదివారం రోజున ఉదయం 7 గంటలకు వరంగల్ పోలీస్ పరెడ్ గ్రౌండ్ నుండి4కె పరుగును ప్రారంభించబడుతుందని మత్తు పదార్థాలను సమూలంగా నాశనం చేసే లక్ష్యంగా చేసే ఈ పరుగులో వరంగల్ పోలీస్ కమిషరేట్ పరిధిలోని వివిధ కళాశాల, పాఠశాలలకు చెందిన విద్యార్థులు, స్థానిక యువత ఈ 4కె పరుగులో ఉత్సాహంగా పాల్గొని యువతలో స్ఫూర్తి నింపాలని పోలీస్ కమిషనర్ యువతకు సూచించారు. ఈ పరుగులో మొదటగా వచ్చిన ముగ్గురికి 5వేలు, 3 వేలు, 2 వేలు చొప్పున నగదు పురస్కారాలు అందజేయడం జరుగుతుందని, ఈ పరుగులో జాతీయ స్థాయి క్రీడాకారులతో పాటు తెలంగాణకు చెందిన ప్రముఖులు, కళాకారులు పాల్గొంటారని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.




## ప్రాణాలు కాపాడిన డయల్ 100

**వరంగల్ క్రైమ్, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
వరంగల్ డయల్ 100 మరో ప్రాణాన్ని కాపాడింది. కాకతీయ యూనివర్సిటీలో యం.యస్.సి. సెకండ్ ఇయర్ చదువుతున్న గుగులోతు బ్రహ్మం (20) వయస్సు తనకు బతకడం ఇష్టం లేదని తను చనిపోతున్నాని వరంగల్ రైల్వే స్టేషన్లో ఉండి తన బాబాయ్ గుగులోత్ లాలుకి ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే గుగులోతు లాలు నక్కగూడెం తండా, చింతాపాలెం మండలం, సూర్యాపేట జిల్లా నుండి ఇంతే జార్గంజ్ పోలీసులకి డయల్ 100కి కాల్ చేసి తెలియ చేయగా సీఐ మచ్చ శివకుమార్ మరియు బ్లూ కోల్ట్ సిబ్బంది కుమార్ వెంటనే స్పందించి, రైల్వే స్టేషన్‌కి వెళ్లి ఆ అబ్బాయిని పట్టుకొని కౌన్సిలింగ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అట్టి ఫ్యామిలీకి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా ఎమర్జెన్సీ ఏ సమస్య ఉన్న వెంటనే డయల్ 100కి ఫోన్ చేస్తే వెంటనే మా పోలీసు వారు బ్లూ కోర్స్ పెట్రోకార్ ఇంటర్సెప్టార్ అందుబాటులో ఉండి వెంటనే పంపించి వారి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.




## వైభవంగా వరలక్ష్మివ్రత పూజలు



**పరకాల, ఆగస్టు 16, ప్రభాతవార్త**
వరాలిచ్చే మహాలక్ష్మి మమ్మల్ని చల్లంగా చూసి.... వరాలు ఇమ్మని వేడుకొంటూ మహిళలు పూజలు చేశారు. అమ్మ అనుగ్రహంతో ప్రతి ఇంట సరి సంపదలు చేకూరుతాయని నిర్వహించే వరలక్ష్మి వ్రతాలు పరకాల డివిజన్ వ్యాప్తంగా శుక్రవారం వైభవంగా సాగాయి.

వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని మహిళా మణులు ఉదయం నుంచే పూజాది కార్యక్రమాలకు ఉపక్రమించారు. స్థానిక ఆలయాల్లో ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణమాసంలో వచ్చే రెండవ శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం అనాధిగా వస్తున్న ఆనవాయితీ, శుక్రవారం తెల్లవారు జామునే నిద్రలేచి ఇంట్లోని మహిళలు, ఆడపిల్లలు, తలస్నానమాడి, సాంప్రదాయ నూతన వస్త్రలు ధరించి పూజామందిరాలను అలంకరించుకున్నారు.

అనంతరం లక్ష్మీదేవి విగ్రహాన్ని నిలుపుకొని సుందరంగా పరిమళ ద్రవ్యాలను ఉంచి, సువాససనలు వెదజల్లే పూలచే అమ్మవారిని అలంకరించుకొని ఒక కలిశాన్ని ఏర్పాటు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి వివిధ రకాలైన మధురమైన పదార్థాలు, పండ్లను నైవేద్యంగా సమర్పించారు. పూజానంతరం ఇంటిచుట్టూ ఉన్న బంధుమిత్రులను, ముత్తదువులను ఆహ్వానించి వారిచే ఆశీస్సులు తీసుకున్నారు. వచ్చిన వారికి నానబెట్టిన శనగలు, పెసలు వాయినంగా ఇచ్చి పంపించారు.

ఈ సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీవ్రతాలను నిర్వహించారు. కొంత మంది మహిళా భక్తులు ఆలయాల్లో జరిగిన సామూహిక వ్రతాల్లో పాల్గొని తరించిపోయారు.

**-భక్తులతో పోటెత్తిన ఆలయాలు....**
వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తే సకల సౌభాగ్యాలు, శుభాలు కలుగుతాయని దీర్ఘసుమంగలిగా వర్ధిల్లవచ్చని ముత్తైదువుల విశ్వాసం.

అందుకే ఈ వరలక్ష్మి వ్రతాన్ని అత్యంత భక్తిభావంతో ఉదయం ఇంటి వద్ద ముగించుకొని సాయంత్రం మహిళలంతా ఆలయాలకు చేరుకోవడంతో భక్తులతో ఆలయాలు కిక్కిరిసి పోయాయి. పట్టణంలోని భవాని కుంకుమేశ్వరస్వామి దేవస్థానం, కన్యకాపరమేశ్వర ఆలయం, దక్షిణ ముఖ అంజనేయస్వామి ఆలయం, శివాలయం, రామాలయం, తదితర దేవాలయాల్లో ఈ వ్రతాలను నిర్వహించారు.

## భక్తిపరవశ్యంతో వైభవంగా వరలక్ష్మివ్రతం

**సంగెం, ఆగస్టు 16, ప్రభాతవార్త**
శ్రావణమాసం అనగానే సకల దేవతలను పూజించి ఆరాధించే అత్యంత పవిత్ర మాసంగా చెప్పబడే ఈ శ్రావణమాసంలో లక్ష్మివారమైన శుక్రవారం రోజు వచ్చే వరలక్ష్మీవ్రతం ముత్తయిదలకు ఎంతో మహోన్నదిగా సకల ఐశ్వర్యాలను కలిగించే ఈ వ్రతాన్ని తమ, తమ ఇళ్లల్లో లక్ష్మీదేవి ప్రతిమను వెండి హోసనమై ఆసీనం చేసి లక్ష్మీదేవిని సర్వాంగ సుందరంగా అలంకరించి వేద బ్రాహ్మణులచే వరలక్ష్మివ్రతాన్ని నిర్వహించుకుంటారు. శుక్రవారం రోజునసంగెం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో భక్తిపరవశ్యంతో వైభవంగా వరలక్ష్మి వ్రతంను ముత్తయిదలు తమ గృహాల్లో వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని బ్రాహ్మణులచే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సంగెం మండల కేంద్రంలో మాజీ ఎంపిపి కందకట్ల కళావతి వరలక్ష్మి వ్రతాన్ని తమ గృహంలో వేద బ్రాహ్మణులచే ఘనంగా నిర్వహించారు. ఈ పూజా వ్రత కార్యక్రమానికి మత్తయిదవలు పాల్గొని లక్ష్మీదేవి పూజను వీక్షించారు. అనంతరం పూజలో పాల్గొన్న మహిళలకు నూతన వస్త్రాలు వస్తువులను వారికి ఇచ్చి సాగనంపారు.



## క్యాంటీన్ మరమత్తు పనుల్లో వేగం పెంచండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### జీడబ్ల్యూ ఎం.సి కార్యాలయ ఆవరణలో క్యాంటీన్ పరిశీలన





**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**
బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణలోని క్యాంటీన్‌కు సంబంధించిన మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న ఇందిర మహిళా శక్తి క్యాంటిన్ మరమ్మత్తు పనులను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్యాంటీన్ పనులలో వేగం పెంచాలని లోపలి వైపు ఫ్లోరింగ్‌తో పాటు లైటింగ్ ఏర్పాటు చేయాలని గోడలపై క్యాంటీన్‌ను తెలియజేసే చిత్రాలను ప్రదరిశంచేలా వేయించాలని, క్యాంటిన్ ఆవరణలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కమండ్ కంట్రోల్ సెంటర్‌ను అనుసందించాలని క్యాంటీన్ వద్ద గల చెట్లను రాళ్ళను వివిధ రంగులతో ఆకర్షణీయం తీర్చిదిద్దాలని క్యాటింన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిఎంహెచ్‌ఓను మేయర్ ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో సీఎంహెచ్‌ఓ డా॥ రాజేష్, టీపీఆర్‌ఓకోల రాజేష్ కుమార్ గౌడ్ టి.ఓ. బిర్రు శ్రీనివాస్, టిఎంసి రమేష్ ఏఈ రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన పోలీస్ ఇన్స్‌పెక్టర్లు

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :**
ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన బదిలీల్లో నూతన బాధ్యతలు చేపట్టిన ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పులి రమేష్, ఏనుమాముల ఇన్స్‌పెక్టర్ రాఘవేందర్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అప్పగించిన పనులను సక్రమంగా నిర్వహిస్తూ నిజాయితీగా ప్రజలకు సేవలందించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు తెలిపారు.



## బీజేపీ పట్టణ అధ్యక్షుడుగా అనిల్‌గౌడ్

*జనగామ టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



జనగామ బీజేపీ పట్టణ అధ్యక్షుడుగా బొమ్మకంటి అనిల్‌గౌడ్‌ను నియమిస్తు బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉత్తర్వుల ంజారీచేశారు. జనగామ పట్టణానికి చెందిన బొమ్మకంటి అనిల్‌గౌడ్ గత 25సంవత్సరాలుగా పార్టీకోసం పనిచేస్తూ గతంలో బీజెవైఎం పట్టణ ప్రధానకార్యదర్శిగా, బీజేపీ ప్రనధాన కార్యదర్శిగా, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. నూతనంగా జనగామ పట్టణ పార్టీ అధ్యక్షునిగా నియమించారు. ఈసందర్భంగా అనిల్‌గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవీఎల్ఎన్.రెడ్డి, సరికొండ సాగర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కొంతం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, పవన్‌శర్మ, ఎల్లయ్య, జనగామ పట్టణ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియచేశారు. తనపై నమ్మకంతో బీజేపీ పట్టణ అధ్యక్షులుగా బాధ్యత ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనుక్షణం పార్టీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని అనిల్‌గౌడ్ తెలిపారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో వైభవంగా సామూహిక వరలక్ష్మీవ్రతాలు

### - చండిక అమ్మవారికి ఘనంగా పంచామృతాభిషేకం

*పాలకుర్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ చండికాదేవి అమ్మవారికి పంచామృతాభిషేకములు, శ్రీసూక్త పూజా విధానం విశేష నీరాజనములు, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు కుంకుమార్చన, పుష్పార్చనలు నిర్వహించి ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*తరిగొప్పుల, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పండుగ కనకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా కనకయ్య మాట్లాడుతూ ఆర్‌టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఇటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పింగిలి ఇంద్రారెడ్డి, బృంగి శివకుమార్, అర్జుల పోషిరెడ్డి, అంజిరెడ్డి, దామెర లూకా, దాస్, థామస్, మైఖేల్, ఎర్రవెల్లి పోచయ్య, ప్రభాకర్, తలకొక్కుల రవీందర్, కొమురెల్లి, యూత్‌నాయకుడు అరుణ్‌రెడ్డి, సుధాకర్, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

*తరిగొప్పుల, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల దేవాలయాలలో మహిళా భక్తులతో కిటకిటలాడాయి. తరిగొప్పుల మండలకేంద్రంలోని శ్రీకృష్ణ గీతామందిరం, చెన్నకేశవ ఆలయాలలో మహిళలు వరలక్ష్మీదేవికి కుంకుమార్చనలు నిర్వహించి ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు చెప్పల సతీష్ శర్మ, కృష్ణానంద, భక్తులు రాజేశ్వరి, పద్మ, శ్రావణి, లక్ష్మీ, మానస, జ్యోతి, ధనలక్ష్మీ, సంధ్య, కవిత, రజిత, అంజమ్మ, స్వప్న, నాగబండి బాలరాములు, తిరుమల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సోమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో వరలక్ష్మీ వ్రతం

*చిల్పూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతములు ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న, కె.మోహన్, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లెల దయాకర్‌రెడ్డి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



మృతురాలు కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ నాయకుడు జిల్లెల దయాకర్‌రెడ్డి ఆర్థికసాయం అందించారు. మండలంలో గంగాపూర్ గ్రామానికి చెందిన దండెం రాజయ్య భార్య విజయ అనారోగ్య కారణాలతో మరణించింది. ఈసందర్భంగా దయాకర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డితో కలిసి మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల నర్సింహులు, ఎడ్ల మధుసూదన్‌రెడ్డి, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, జ్యోతి, ఉమాపతి, జిల్లెల జెలేందర్‌రెడ్డి, ఇండ్ల రాములు, బందారం ధనుంజయ, గోపగోని యాదగిరి, బందారం నర్సమ్మ పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజలు

*జనగామ టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని పలు ఆలయాలలో, ఇంటి ఆవరణలో వరలక్ష్మీవ్రత పూజలను మహిళలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ రెండవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని జనగామ జిల్లాకేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల దేవాలయాలలో మహిళా భక్తులతో కిటకిటలాడాయి. ఈసందర్భంగా పట్టణంలోని సంతోషిమాత దేవాలయం, చెన్నకేశవ ఆలయంతోపాటు పలు ఆలయాలలో, ఇంటి ఆవరణలో మహిళలు వరలక్ష్మీదేవికి కుంకుమార్చనలు నిర్వహించి ప్రత్యేకపూజలు చేశారు. అమ్మవారికి పూలు, పండ్లు సారే సమర్పించారు. అనంతరం సాయం సమయంలో నిండు ముత్తయిదువలకు వాయనం ఇచ్చి అమ్మవారి ప్రసాదం పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులకు అందచేశారు. పూజా కార్యక్రమంలో జాల సరిత, పండు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటమ్మ కుటుంబానికి ఆర్థికసాయం

*చిల్పూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన మోతె వెంకటమ్మ కుటుంబాన్ని 2008-09 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన వారు పరామర్శించి 1క్వింటా 25కిలోల బియ్యంను అందచేశారు. ఈకార్యక్రమంలో గాలిప్రవీణ్, లోడం సంపత్, నేరళ్ల రవి, వెలిశాల అనిల్, ముత్యాల సురేష్, లింగనబోయిన నరేష్, జక్కుల శ్రీను, పురుమని రవి, జక్కుల శ్రీకాంత్, ఇట్టబోయిన సాంబరాజ్, గుండాబోన హరీష్, పెసరి రఘు, తీగుల్ల రాజేందర్, మారబోయిన మహేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీచేసిన తహసీల్దార్లు

*పాలకుర్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలో జనగామ జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తహసీల్దార్ కె.శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆస్పత్రికి వైద్యపరీక్షల నిమిత్తం వచ్చే రోగులను ఆస్పత్రిలో సమస్యలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ధర్నాను విజయవంతం చేయాలి

*బచ్చన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



ఈనెల 30న సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కా.మంగళంపల్లి జనార్ధన్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో బీకెఎంయు మండల కార్యదర్శి దండుగుల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అవుతుందని ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి బంటు పాండు, వెంకట్‌రెడ్డి, సుద్దాల యాదగిరి, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో వరలక్ష్మీ పూజలు

*జనగామ టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని బాలాజీ నగర్‌లో బొద్దుల రాజమణి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి పూలు, పండ్లు, సారే సమర్పించారు. అనంతరం నిండు ముత్తయిదువులకు వాయనం ఇచ్చి అమ్మవారి ప్రసాదాన్ని అందచేశారు. మహిళ భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*రేగొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త*

స్థానిక పోలీస్ స్టేషన్లో చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్సై సందీప్ కుమార్‌ను శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మైస రమేష్, మండల అధ్యక్షులు చిలువేరు సంపత్‌లు సీఐ మల్లేష్ యాదవ్‌కు, ఎస్సై సందీప్ కుమార్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సామర్ల శ్రీనివాస్, బోట్ల రమేష్, గోరుకొత్తపల్లి మండల కన్వీనర్ బట్టు శ్రీనివాస్, నాయకులు జూపాక బాబురావు, ఆలూరి సురేష్, దైనంపెల్లి వెంకన్న, చిలువేరు స్వామి, కొండమల్ల విష్ణు, మోరే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగ సంఘం
## వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నెల్లుట్ల సుమన్

నర్సంపేట, ఆగస్టు 16,ప్రభాతవార్త



తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నెల్లుట్ల సుమన్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖిలా వరంగల్‌లో ఉద్యోగ సంఘ సభ్యులు సమావేశం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌర అధ్యక్షులుగా తాళ్ల సునీల్, ముఖ్య సలహాదారులుగా యోచన భరత్, మారుమూల ఆనందం, వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా జూపాక శివ, ప్రధాన కార్యదర్శిగా నెల్లుట్ల సుమన్ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గొలుసులో రంజిత్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా కన్నిక కాబడిన నెల్లుట్ల సుమన్ మాట్లాడుతూ తనకు సహకరించిన టిఎస్ఎస్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఉద్యోగ సంఘం బలోపేతానికి అదేవిధంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.

## మహిళలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



మహిళలలో దాగి ఉన్న ప్రతిభను విలికి తీయాలని ఇంచార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రీనా అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మగ్గం శిక్షణ మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేత మహిళలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంచార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రీనా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ఇలాంటి పోటీలు నిర్వహించిన సంస్థ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతిభ సంస్థ నిర్వహకలు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, కన్స్యూమర్ ఫోరమ్ విజిలెన్స్ కమిటీ మెంబర్స్ నాగేల్లి సారంగం గౌడ్, గండి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కమ్మపెల్లి అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త

కమ్మపెల్లి అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎనుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు మిట్టగడపల తిరుపతి మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క ఆశయాలు బోధించు, సహకరించు, పోరాడు సేవా కార్యక్రమలలో సంఘం సభ్యులు ముందుండి పనిచేయాలని అని కోరాడు. నూతన కమిటీ ఎన్నుకున్నారు. కమిటీ సభ సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడు కొమ్ముక రవి, ఉపాధ్యక్షుడు మిట్టగడపల క్రాంతి కుమార్, కార్యదర్శి జన్ను రాజు, కోశాధికారి జీనుక రాజేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్‌ను అత్యాచారం చేసి దారుణంగా చంపిన దుర్మార్గులను ఉరితీయాలి

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



కలకత్తాలో ఆర్‌జికర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో విధులు నిర్వహిస్తున్న పీజీ సెకండీయర్ వైద్య విద్యార్థిని 36 గంటలు వైద్య సేవలు అందించి విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా దుర్మార్గులు అత్యంత కిరాతంగా అత్యాచారం చేసి హత్య చేయడం దేశ మహిళా లోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తున్నది, స్వాతంత్ర్య భారత దేశంలో మహిళల పసిపిల్లల రక్షణ అందని ద్రాక్షల మారిందని ఇందుకు పాలకవర్గాలు సిగ్గుపడాలని ఏఐఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య(ఏఐఎఫ్‌డి డబ్ల్యూ) నర్సంపేట ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ నాయకురాలు జమున అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశంలో వంగల రాగసుధ మాట్లాడుతూ దేశానికి సాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన మహిళలపై హత్యలు అత్యాచారాలు లైంగిక వేధింపులు పెరుగుతన్నాయన్నారు. అంతకు ముందు సమావేశంలో అత్యాచారంతో హత్యకు గురైన జూనియర్ డాక్టరన మృతికి నివాళి అర్పించారు. మహిళ సంఘం డివిజన్ నాయకురాలు గణిపాక బిందుజ్యోతి, అచల స్వరూప, నిర్మల, సుభద్ర, లక్ష్మీ, పుట్టపాక సునీత, రామ తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల్లో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, ఆగస్టు 16, ప్రభాతవార్త



మండలంలోని మల్లంపల్లి కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల్లో శుక్రవారం ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అన్ని రకాల పరీక్షలు చేశారు. ముందుగా హెచ్‌బి ఐన్ శాతం పరీక్షలు చేశారు. అనంతరం రక్తపూత పరీక్షలు చేశారు. రక్తం తక్కువ ఉన్నవారికి ఐరన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌బిఎస్‌కే డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. అనంరదం ఐరన్ ఉన్న బెల్లం, ఆకుకూరగాయాలు డ్రై ఫ్రూట్స్ నాన్ వెజిటేరియన్ పండ్లు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ మృదుల, ప్రిన్సిపాల్ మంజుల, ఏఎన్ఎం దివ్య, ఫార్మసిస్టు అన్నపూర్ణ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, ఆగస్టు 16,ప్రభాతవార్త



మండల ంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గోర్కటి సురేందర్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి పార్థివ దేహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎలా మృతి చెందారు వివరాలు అడిగి తెలుసు కున్నారు. నాయకులు ఇంగె రామారావు, బోటికె సంజీవ, ఒలిగె నర్సింగరావు, డ్యాగం శివాజీ, నరిగె ప్రవీణ్, కొత్తకొండ రవివర్మ, అమ్మ రోహిత్, బండారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదాండరామ్‌ను కలిసిన బిజెఎస్ నాయకులు

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి పొంది శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన కోదాండరామ్‌ను వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు షేక్ జావిద్ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు ఆ పార్టీ నాయకులు సోల్తీ సాయికుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జావిద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

## వెంట పడుతున్న కుక్కలు

### ద్విచక్ర వాహనదారుల బెంబేలు

### రోడ్లపైనే గుంపులు గుంపులు

చెన్నారావుపేట,ఆగస్టు 16, ప్రభాతవార్త

కుక్కల బెడద రోజురోజుకు పెరిగిపోతున్నాడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వాడవాడనా రోడ్ల వెంట కుక్కలు గుంపులు గుంపులుగా చేరిపోతుండడంతో అటుగా వెళ్లాలంటేనే ప్రయానికులు స్థానికులు బీతిల్లుతున్నారు. ఊరు వాడ పల్లె పట్టణం అనే తేడా లేకుండా కుక్కల స్వైరవిహారానికి ఎంతోమంది ఆసుపత్రుల పాలవుతున్న సంఘటనలు నిత్యం దర్శనమిస్తున్నాయి.

**అర్థరాత్రి కుక్కల హల్‌చల్...:** కాగా చెన్నారావుపేట మండల కేంద్రంలో కుక్కల బెడద రోజురోజుకు పెరిగిపోతుందని పలువురు వాపోతున్నారు. రాత్రి అయిందంటే కుక్కలు వెంట పడుతున్నాయని పలువురు వాహనదారులు పేర్కొంటున్నారు. చెన్నారావుపేట ప్రధాన కూడలి నుండి ఉప్పరపల్లి మార్గంలో ఈ బెడద మరీ ఎక్కువగా ఉంటుందన్నారు. అరుస్తూ కొంత దూరం కుక్కలు వెంట పడుతున్నాయి అంటున్నారు. దీంతో బతుకు జీవుడా అంటూ వాహనదారులు బేంబేలు ఎత్తిపోతున్నారు. వాటి బారి నుండి బయటపడేందుకు నానా తంటాలు పడుతున్నామంటున్నారు. అలాగే నర్సంపేటకు వెళుతుంటే ముగ్ధంపురం బ్రిడ్జి దాటాక రోడ్డుపై ఇదే పరిస్థితి ఉందంటున్నారు.

**నివారణ చర్యలు శూన్యం...:** కాగా కుక్కలు బెడద రోజురోజుకు అధికమవుతున్న అధికారులు గానీ గ్రామపంచాయతీ గానీ ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదే పరిస్థితి నెలకొంటే రానున్న రోజుల్లో మరెన్నో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం స్పందించి కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకొని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.




**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## వాసవి కళ్యాణ మండపం నందు సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతం

నర్సంపేట,ఆగస్టు 16, ప్రభాతవార్త



శ్రావణ మాస రెండో శుక్రవారం వరలక్ష్మీ శుక్రవారం సందర్భంగా నర్సంపేట వాసవి కళ్యాణ మండపం నందు మండల సంఘం వారి ఆధ్వర్యంలో సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పబ్బా రమేష్, వంగటి గోవర్ధన్, వేముల రాజు, గరేపల్లి శ్రీనివాస్, దొడ్డ రవీందర్, వాసవి మహిళా విభాగ్ అధ్యక్షులు శింగిరికొండ రజిని, కోశాధికారి ఇమ్మడి పద్మ మరియు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నర్సంపేట పిసిసి సభ్యులు

నెక్కొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త



ఇండ్ల కొమురమ్మ మృతదేహాన్ని నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి సందర్శించి నివాళి అర్పించారు. నెక్కొండ మండల కేంద్రానకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇండ్ల రవి తల్లి ఇండ్ల కొమురమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, న్యాయవాది బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడిడ సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



గురువారం కేటీఆర్ మహిళలపై అనుచిత వాఖ్యలు చేయడం జరిగింది. మహిళల్లోకాన్ని అవమాన పరచడం జరిగింది కాబట్టి శుక్రవారం రాష్ట్ర మహిళా లోకం మొత్తం కేటీఆర్ తీరుపై నిరసన తెలపడం జరిగింది. అందులో భాగంగా నర్సంపేట నియోజకవర్గలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నర్సంపేట మహిళా మణులు కేటీఆర్ తీరుపై మండిపడ్డారు. ఇందులో భాగంగా శుక్రవారం నర్సంపేటలో నిరసన తెలిచజేశారు. ఇందులో భాగంగా కేటీఆర్ తీరుపై వరంగల్ జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ కేటీఆర్ వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పార్వతమ్మ, మహిళా నాయకులు అడేపు రమాదేవి, నూనె పద్మ, పద్మాభాయి, మహిళా నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక రంగంలో 35 ఏళ్లు

**కార్మిక పక్షపాతిగా గుర్తింపు**

**నిస్వార్థ సేవలకు నిలువుటద్దం**

**తెలంగాణ సాధనలో పోరుబాట**

**సేవలకు మారు పేరుగా నిలిచిన అప్పాని శ్రీనివాస్**

*భూపాలపల్లి, ఆగస్టు16, ప్రభాతవార్త*



ఏ కార్మిక సంఘంలో పనిచేసినా.....కార్మిక వర్గ ప్రయోజనాలను ఏజండాగా ఎంచుకొని , ఎటువంటి స్వార్ధం లేకుండా నిస్వార్ధకంగా కార్మిక వర్గం కోసం గత 35 ఏళ్ల విశిష్టమైన సేవలను అందిస్తున్నారు, సేవలకు మారు పేరుగా నిలిచారు భూపాలపల్లి ఏరియాకు చెందిన అప్పాని శ్రీనివాస్. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కార్మిక వర్గంను ఉత్తేజ పరచి ఉద్యమబాట పట్టించటంలో అప్పాని శ్రీనివాస్ ముందున్నాడు. ఆత్మహత్యలు వద్దు....బరిగే ఇరిగే వరకు కొడతాం అనే నినాదంతో సింగరేణిలో అలాయ్ బలాయ్ వంటి కార్యక్రమాలను చేపట్టి కార్మిక వర్గంను ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన వైపు తీసుకుపోయి సింగరేణిలో సకల జనుల సమ్మెను విజయవంతం చేయటంలో కీలక పాత్ర పోషించిన వారిలో అప్పాని శ్రీనివాస్ ఒకరు.

**సింగరేణిలో ఆయన నేపద్యం.....:**మంచిర్యాల మండలం నమునూర్‌లో జన్మించిన అప్పాని శ్రీనివాస్ తండ్రి అప్పాని భూమయ్య మందమర్రి ఏరియాలో షాట్‌ఫైరర్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. 1990లో మందమర్రి ఏరియాలో



బదిలీ ఫిల్లర్‌గా సింగరేణిలో చేరిన అప్పాని శ్రీనివాస్ 1999లో అంచలంచెలుగా ప్రమోషన్ పొందుతూ మైనింగ్ సర్ధార్‌గా భూపాలపల్లి ఏరియాకు బదిలీపై వచ్చారు. 1993 నుండి 2001 వరకు సాజక్‌లో క్రీయాశీలకంగా పనిచేసిన శ్రీనివాస్ 5వ వేజ్‌బోర్డు సాధన కోసం మూడు సార్లు సమ్మె చేసి మెరుగైన వేతన ఒప్పందం చేయించుటకు కృషి చేశాడు. 14800 మంది బదిలీ ఫిల్లర్‌లను ఏక కాలంలో కోల్‌ఫిల్లర్‌లుగా పర్మినెంట్ చేయటంలో ఆయన పాత్ర ఎంతో ఉన్నది. సాజక్‌లో రఘునాథ్‌రావు ఆద్వర్యంలో 1998లో సింగరేణిలో మొదటి సారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరగగా ఆర్జీ1, 2లో ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందించటం కోసం పనిచేశారు. 19 ఫిబ్రవరి 2001లో సింగరేణిలో రెండవ సారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరగగా భూపాలపల్లి ఏరియాలో సాజక్‌ను రెండవ స్థానంలో నిలిపారు. 2002లో సాజక్‌ను ఐఎన్‌టియుసిలో విలీనం చేసి భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శిగా పనిచేసిన అప్పాని శ్రీనివాస్ వైఎస్సార్ పాదయాత్రలో భూపాలపల్లి సింగరేణి కార్మికులకు గోదావరి జలాలను అందించాలని కోరి సాధించుకున్నారు. 14 మే 2003లో 3వ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసి గెలుపొందటంలో ప్రధాన పాత్ర పోషించారు. 2005లో ఎంటిఎస్‌ఏ ఆద్వర్యంలో అండర్‌గ్రౌండ్‌లో చార్జి అలవెన్స్‌కు వ్యతిరేకంగా పోరాడి కోర్టును ఆశ్రయించి సాధించారు. ఆనాటి తెలంగాణ ఉద్యమ నేత కేసిఆర్ సూచనల మేరకు ఎంటిఎస్‌ఎను టీబీజీకేఎస్‌లో విలీనం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించారు.

**తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక పాత్ర..** :2005 నుండి 2019 వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సింగరేణి కార్మికులను సైతం ఉద్యమబాట పట్టించటం కోసం విశేషంగా కృషి చేశారు. 2007, 2012, 2017 సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గెలుపు కోసం పనిచేశారు. భూపాలపల్లి ఏరియాలో టీబీజీకేఎస్ కార్యాలయ భవన నిర్మాణం చేపట్టి అప్పట్లో తెలంగాణ



మంత్రి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించారు. సకల జనుల సమ్మెలో కార్మికులను ఉత్తేజ పరచి విజయవంతంకు విశేషంగా పనిచేశారు. కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా కార్మికుల మద్దతును తీసుకొని ఉద్యమంను ముందుకు సాగించారు. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది ఆత్మత్యాగాలు, బలిదానాలు చేసుకుంటున్న క్రమంలో చలించిన అప్పాని శ్రీనివాస్ వాటి నిర్మూలన కోసం సింగరేణిలో ఆత్మహత్యలు వద్దు బరిగే ఇరిగే వరకు కొడతాం నినాదంతో అదే విధంగా సింగరేణిలో అలాయ్ బలాయ్ కార్యక్రమం చేపట్టి సింగరేణి గనులలో సమ్మె చేయించి ఉద్యమంకు వేడి పుట్టించారు. భూపాలపల్లి ఏరియాలో అప్పటి కోల్‌బెల్ట్ ప్రాంత ఎంఎల్‌ఎలతో తెలంగాణ ఉద్యమ సాధన కోసం బహిరంగ సభను సైతం నిర్వహించి సక్సెస్ చేశారు. 2019లో బీజేపి నేత కిషన్‌రెడ్డి సమక్షంలో బీఎంఎస్‌లో చేరిన అప్పాని శ్రీనివాస్ అనేక కార్మికుల హక్కుల సాధనలో ముందున్నారు. బీఎంఎస్ కార్యాలయంను సైతం నిర్మించగా ఈనెల 18న తిరిగి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. బీఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ నుండి వర్కింగ్ ప్రసిడెంట్‌గా అంచలంచెలుగా ఎదిగిన అప్పాని శ్రీనివాస్.

## లాభాల వాటా 35 శాతం చెల్లించాలి

*భూపాలపల్లి, ఆగస్టు16, ప్రభాతవార్త*



సింగరేణి కార్మికులకు లాభాల వాటా 35 శాతం చెల్లించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షుడు కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను సత్వరమే ప్రకటించి వాటాను సైతం కార్మికులకు 35 శాతం చెల్లించాలన్నారు. సింగరేణి ఎన్నికల సమయంలో కార్మికుల సమస్యలను తమ మానిఫెస్టోలో పొందుపరచిన ఏఐటియుసి, ఐఎన్‌టియుసి నాయకులు నమ్మించి ఓట్లు దండుకున్న తర్వాత వారి సమస్యలను గాలికి వదిలేసారని ఆరోపించారు. వారు కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే నాయకులుగా చలామణి అవుతున్నారని, గత 8 మాసాలుగా ఏనాడు కార్మిక సమస్యలను పట్టించుకోలేదన్నారు. లాభాల వాటా, సొంతింటి కల, పెర్క్స్ మీద ఇన్‌కంటాక్స్ వాపస్ వంటి దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. నాయకులు నీరటి రాజన్న, జైపాల్, దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి శ్రీనివాస్, శ్రీధర్, లింగయ్య, జయశంకర్, మదుకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా శ్రావణ వరలక్ష్మివ్రత పూజలు

**-భవాని మాతకు ప్రత్యేక పూజలు**

**-భారీగా తరలివచ్చిన మహిళలు**

**-స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

*గణపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రత పర్వదినం సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు నాగరాజు కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నందీశ్వర అభిషేకం నిర్వహించారు. వరలక్ష్మి పూజా కార్యక్రమాల సందర్బంగా ఆలయంలోని భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకరించారు. మహిళలు వరలక్ష్మి వ్రత పర్వదినం సందర్బంగా వాయినాలు సమర్పించుకున్నారు. మహిళలు నాగేంద్ర స్వామి పుట్ట వద్ద పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అభిషేకం అనంతరం స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. హారతి అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## జయశంకర్ వార్త

**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ**

## కొడవటంచలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు

*రేగొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త*



మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం వేడుకలు ఘనంగా జరిగాయి శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమార్చనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని గజవాహనం సేవపై ఆలయ వీధుల గుండా ఉరేగించారు. అనంతరం నివేదిక తీర్థ ప్రసాదంను స్వీకరించారు. శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్, పుర ప్రముఖులు కొలుగురి రాజేశ్వరరావు, ముల్కనూరి బిక్షపతి, ఆలయ సిబ్బంది గోరంట్ల శ్రావణ్, సున్నాయిల సుధాకర్ నాగుల సుదర్శన్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## క్లాత్‌స్టోర్, కంగనహాల్‌ల ప్రారంభం

*చిట్యాల, ఆగస్టు 16, ప్రభాతవార్త*



మండలంలోని నవాబుపేట గ్రామంలో ఏర్పాటుచేసిన శ్రీ రాజరాజేశ్వరి క్లాత్‌స్టోర్, గణపతి కంగానహల్ షాపులను కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకుంట రామయ్యపల్లి మాజీ సర్పంచ్ ముకిరాల మధు వంశీకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నవబుపేట మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నకర్‌రెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సాదా రమేష్, మహిళా అధ్యక్షురాలు పింగిలి జ్యోతి, మాజీ ఎంపీటీసీ సర్వ ఉమా, నాయకులు తిప్పని ప్రసాద్, యూత్ అధ్యక్షుడు మాచర్ల వినయ్, అనగాని రామ్ లక్ష్మణ్, మేడిపల్లి అజయ్, ప్రణయ్, సర్వేశం, సాయి కృష్ణ, అమరేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విగ్రహ దాతలకు ఘన సన్మానం

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు పెద్దకుంటపల్లిలో నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించేందుకు పెద్దకుంటపల్లికి చెందిన బానోత్ మోహన మోతిలాల్ దంపతులు అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చారు ఈ సందర్బంగా ఆలయంలో మోహన మోతిలాల్ దంపతులు శుక్రవారం అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోహన-మోతిలాల్ దంపతులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో తమ వంతు సహాయంగా దేవుని అనుగ్రహంతో అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు డింగిరి లక్ష్మీనరసింహస్వామి, పెద్దకుంటపల్లి ప్రజలు మోహన-మోతిలాల్ దంపతులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నవగ్రహాల దాతలుగా పెద్దకుంటపల్లికి చెందిన గుగులోత్ సాత్విక-రాజునాయక్, వారి కుమారుడు అద్విక్రమ్ నాయక్‌లు ముందుకు వచ్చారని విగ్రహ దాతలు మోహన-మోతిలాల్ దంపతులు తెలిపారు.



# ప్రాథమిక పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

**-ప్రజల భద్రతతోపాటు మన భద్రత కూడా చాలా ముఖ్యం**

**-మల్టిజోన్ I ఐజి చంద్రశేఖర్‌రెడ్డి**

మహబూబాబాద్,ఆగష్టు16,ప్రభాతవార్త

ప్రాథమిక పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని మల్టిజోన్ 1 ఐజి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ వారికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకగా సాయుధ బలగాలు గౌరవ వందనం అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పనితీరును, మావోయిస్టుల కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత



ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని, కన్విక్షన్ రేట్‌ను పెంచాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసులు పనిచేయాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 5ఎస్ అమల్లో భాగంగా పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను, ఫైళ్లను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ప్రాంతంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావు, ఏ.ఆర్ డిఎస్పిలు శ్రీనివాస్, విజయ్‌ప్రతాప్, టౌన్ సిఐ దేవేందర్, రూరల్ సిఐ సర్వయ్య, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం

**-సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించాలి**



మహబూబాబాద్,ఆగష్టు16,ప్రభాతవార్త

బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఈ నెల 18న ఘనంగా నిర్వహించుకోవాలని గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు ఎస్సి,ఎస్టి,బిసి మైనార్టీ వర్గాలను కలుపుకొని గోల్కొండ కోటను ఏలిన రాజు సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. వారి జయంతిని ఊరు వాడ, మండల, జిల్లా కేంద్రాల్లో ఘనంగా జరుపుకోవాలన్నారు. నేటి యువత వారి ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు. ఎవరికి వారు పాపన్న స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పోరాడి తమ హక్కులను సాధించుకుందామన్నారు. రాజకీయ రిజర్వేషన్‌లో మన వాటా ఏది అనే దిశగా మనం నడువాలని మన బహుజనులు రాజ్యాధికారం చేపట్టాలని ఆ దిశగా మిలిటెంట్ ఉద్యమాలు, పోరాటాలు చేయాలన్నారు. ఆయన వెంట నాయకులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడికె భద్రసేనగౌడ్, గౌరవ అధ్యక్షులు మద్యల శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి గద్దం సమ్మయ్యగౌడ్, అధికార ప్రతినిధి లింగాల వీరభద్రంగౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు గాడిపెల్లి శేఖర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రీతికరమైనది వరలక్ష్మి వ్రతం

మరిపెడ,ఆగష్టు16,ప్రభాతవార్త



వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా జరుపుకున్నారు. మహిళలు ప్రొద్దున్నే లేచి తలంటు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి హిందు ఆచారా సాంప్రదాయల బద్ధంగా వరలక్ష్మి వ్రత పూజలు చేశారు. ఆడపడుచులను, ఇరుగింటి వారిని తమ ఇళ్లకు పిలుచుకొని పూలు, పండ్లు, గాజులతో వాయినాలు ఇచ్చుకున్నారు. కుటుంబం సిరిసంపదలు, పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వరలక్ష్మి వ్రతం నిర్వహించుకున్నారు. దీంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.

## మైనార్టీ రెసిడెన్షియల్ వార్డెన్‌కు ఉత్తమ వార్డెన్ అవార్డు

మహబూబాబాద్,ఆగష్టు16,ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ వార్డెన్ ఎం.డి ఇస్మాయిల్‌కు ఉత్తమ వార్డెన్ అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఎం.డి హరుణ్ పూలబొకే, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మున్ముందు మరెన్నో అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి అలీమ్‌పాషా, జైరుద్దిన్, వేణుగోపాల్, దేవ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ ఆఫీస్‌లో దళారి వ్యవస్థను కట్టడి చేయాలి

**-సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య**

మరిపెడ,ఆగష్టు16,ప్రభాతవార్త



బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డును కొంతమంది దళారులు నిర్మాణ రంగంతో సంబంధం లేని వాళ్లకు అధిక డబ్బులు వసూలు చేసి కార్డులు ఇప్పిస్తున్నారని తక్షణమే తక్షణమే దళారి వ్యవస్థను కట్టడి చేయాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిల్డింగ్ రంగానికి సంబంధాలు లేని వారికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు ఇస్తూన్నారని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి దళారి వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలన్నారు. బోగస్ కార్డులను రద్దుచేసి నిజమైన కార్మికులకు లబ్ది జరిగేలా చూడాలన్నారు. ట్రేడ్ యూనియన్ రంగంతో సంబంధం ఉన్న కార్మికులు యూనియన్ లెటర్‌పాడ్, రిజిస్టర్ నెంబర్‌తో వచ్చిన వారికి మాత్రమే అర్హత కల్పించాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల క్లైములను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండ వీరస్వామి, నాయకులు బిక్షం, సైదులు, లక్ష్మణ్, మహేష్, నరేష్, శ్రీను, వెంకన్న, శ్రీను, రమేష్, ఉపేందర్, వెంకన్న, రమేష్, మదర్, ఉపేందర్, లింగన్న పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

బయ్యారం,ఆగష్టు16,ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇందులో భాగంగా కొత్తగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ ఆరెం నాగేశ్వర్‌రావు(60) కామెర్లతో మరణించగా వారి మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. సింగారం–2 కాలనీలో ఇటీవల మరణించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గంగావత్ రాజన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్తపేట గ్రామంలో ఇటీవల మరణించిన కొమురయ్యగౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. మారుతి సీతమ్మ ప్రమాదంలో గాయపడగా పరామర్శించారు. బ్రెయిన్‌లో రక్తం గడ్డకట్టడంతో చికిత్స పొందుతున్న పసుపులేటి సాంబయ్యను, ఇటీవల ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన దారం సాంబశివరావును పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండలపార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి నాయకుల దౌర్జన్యం హేయమైన చర్య

**-మండల వెంకన్న**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగష్టు16,ప్రభాతవార్త



సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ మండలాలకు అందించాలనే డిమాండ్‌తో శాంతియుతంగా ముఖ్యమంత్రిని కలువడానికి వెళ్తున్న న్యూడెమోక్రసి పార్టీల బృందాన్ని ఇల్లందు సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో దౌర్జన్యం హేయమైన చర్య అని అఖిల భారత రైతు కూలీసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. దీనికి నిరసనగా శుక్రవారం స్థానిక భట్టు అంజయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు డిజైన్‌ను మార్చి రెండు పంటలు పండే ప్రాంతాలకు నీటిని తరలించాలనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుటిలయత్నాన్ని నిరసిస్తూ ముఖ్యమంత్రిని కలువడానికి వెళ్తున్న నాయకులు మధు, సారంగపాణి, నందగిరి వెంకటేశ్వర్లు, తుపాకుల నాగేశ్వర్‌రావులను ఇల్లందులో అరెస్ట్ చేసి కొట్టుకుంటూ స్టేషన్‌కు తీసుకెళ్లారని అన్నారు. ఈ చర్య ద్వారా కాంగ్రెస్‌పార్టీ అసలు స్వరూపం బయట పడిందన్నారు. ప్రజాప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా ప్రాజెక్టు నీటిని తమకు అనుకూల ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తుందని అన్నారు. దౌర్జన్యాల పూరిత చర్యల ద్వారా ఎంతోకాలం పరిపాలన కొనసాగించలేరని తప్పనిసరిగా ప్రజాప్రతిఘటన ఎదురవుతుందని హెచ్చరించారు. నాయకులపై చేయి చేసుకున్న ఇల్లందు సిఐ సత్యనారాయణను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైస శ్రీనివాస్, గునిగంటి రాజన్న, పాపారావు, వెంకటేశ్వర్లు, హలావత్ లింగ్య, సత్యనారాయణ, జబ్బార్, కోటేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మహబూబాబాద్,ఆగష్టు16,ప్రభాతవార్త



మహిళల పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేసిన ట్లు మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. మహిళలపై కేటిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకొని మహిళలకు క్షమాపణ చెప్పాలని లేదంటే తెలంగాణ రాష్ట్ర మహిళలు తగిన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించారు. మహిళలపై కాంగ్రెస్‌పార్టీకి గౌరవం ఉందని ప్రభుత్వం ఏర్పడగానే మొదట మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘోరపరాభవంతో కేటిఆర్ మతి భ్రమించి ఇలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, విజయలక్ష్మి, విజయ్, హరిసింగ్, సురేష్‌నాయుడు, ఎం.డి హరుణ్, లకావత్ పద్మ, నాజర్, సదాశివుడు, నర్సింహరావు, శ్రీనివాస్, రాందాస్, ఎర్ర రమేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కురవిలో వరలక్ష్మి వ్రతం పూజలు

కురవి,ఆగష్టు16,ప్రభాతవార్త

మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మహిళలు వరలక్ష్మి వ్రతం నిర్వహించుకున్నారు. వరలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆడపడుచులను, చుట్టుపక్కల వారిని పిలిచి పండ్లు అందజేసి వాయినాలు ఇచ్చుకున్నారు. దీంతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది.

# కేటిఆర్ దిష్టిబొమ్మ దహనం

నెల్లికుదురు,ఆగష్టు 16,ప్రభాతవార్త



మహిళలను కించపర్చే విధంగా బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు కేటిఆర్ మాట్లాడరని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో మండల పార్టీ అధ్యర్యంలోకేటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకేటశ్వర్లు మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్‌ను ఓడించి బుద్దిచెప్పినా కేటిఆర్ జ్ఞానోదయం కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ మహిళలకు ఉచితబస్సు పథకం ప్రవేశపెట్టి ఆడబిడ్డలను గౌరవిస్తుంటే, అది చూసి ఓర్వలేని కేటిఆర్ మహిళలు బస్సుల్లో డ్యాన్సులు చెస్తున్నారని, ఎంజాయి చేస్తున్నారని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఇది పేదల ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను అగౌరవపరిస్తే సహించేది లేదని మీ ఆహంకారపు మాటలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బలాజీ నాయక్, మాజీ ఎంపిపి జెల్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, కుమ్మరికుంట్ల మౌనేందర్, తూళ్ళ ప్రణయ్, జిలుకర యలాద్రి, పులి వెంకన్న, వెన్నం క్రాంతి, మద్ది రాజేష్, సలుగు హన్మంతు, గుండ్లపల్లి యాకయ్య, వరిపెల్లి ఉప్పలయ్య, దాసరి ప్రకాష్, వరిపెల్లి పూర్ణచందర్, ఆకుల కోంరెల్లీ, నర్సయ్య, ఏలియా, బత్తిని మల్లయ్య, బరిగల సమ్మయ్యలతోపాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలి

నర్సింహులపేట,ఆగష్టు 16, ప్రభాతవార్త



అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జయపురం గ్రామానికి చెందిన మందుల ఉప్పలయ్యకు దళితరత్న అవార్డు రావడంతో వారిని అభినందించిన అనంతరం మాట్లాడుతూ.... మండలానికి ఈ అవార్డు రావడం అభినందనీయమన్నారు. చిర్ర సతీష్, రవి కుమార్, ఎల్లయ్య, గాడిపల్లి శ్రీను, శివ, మధు, యాదగిరి, మాజీ ఎంపిటీసి, సర్పంచ్ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మివ్రతం

నర్సింహులపేట,ఆగష్టు 16, ప్రభాతవార్త



శ్రావణ శుక్రవారం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరీ ఆలయంలో వరలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, దేవేందర్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చనలు, అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం అతి వైభవంగా నిర్వహించారు, కాగ శివాలయం భక్తలతో కిటకిటలాడింది.

## గీతా కార్మీకుల సమస్యలు పరిష్కరించాలి

నర్సింహులపేట,ఆగష్టు 16, ప్రభాతవార్త



గీతా కార్మీకుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ కల్లుగీత కార్మీకసంఘం మండల నాయకులు గుండగాని వెంకన్న గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గీత కార్యక్రమ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రప్రభుత్వం గీతా కార్మీకుల సమస్యలను గుర్తించేందుకు ఉన్నతస్ధాయి కమిటీని వేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. గీతా కార్మీకులకు ద్విచక్ర వాహానాల పంపిణీతోపాటు సెఫ్టీ మోకులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దోమల యాదగిరి, గాడిపల్లి శ్రీనివాస్ గౌడ్, చిర్ర సతీష్, ఉపేందర్, నాగమని తదితరులు పాల్గొన్నారు.

## అయ్యగారిపల్లిలో వైద్య శిభిరం

ఇనుగుర్తి,ఆగష్టు 15, ప్రభాతవార్త



మండలం లోని 'అయ్యగారిపల్లి గ్రామంలో ఇంటింట విష జ్వరాల జోరు, అలంకారప్రాయంగా హెల్తు సెంటర్' అనే కథనానికి స్పందించిన వైధ్యాధికారులు శుక్రవారం గ్రామంలో ప్రత్యేక వైద్య శిభిరం నిర్వహించి 68మంది రోగులకు జ్వర పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఈఒ బిక్షపతి, హెల్తు విజిటర్ క్రిష్ణవేణితోపాటు ఏఎన్ఎంలు, అశాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన నాయకులు

నర్సింహులపేట,ఆగష్టు 16, ప్రభాతవార్త



మండలానికి నూతన ఎస్సైగా బాద్యతలు స్వీకరించిన ఎస్సై సురేష్‌ను జయపురం గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు మర్యాధ పూర్వకంగా కలుసుకుని శాలువాతో నన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ్ల ఐలయ్య, నెలకుర్తి అశోక్‌రెడ్డి, చంద్రారెడ్డి, వాసు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగూడురు వాసికి కఠిన సేవా పథకం

ఇనుగుర్తి,ఆగష్టు 15, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన గాడిపల్లి సంతోష్ కుమార్ పోలీస్ శాఖలో కఠినసేవా పథకం లబించింది. కొత్తగూడెం 6వ బెటాలియన్‌కు చెందిన ఈయన వరంగల్ జిల్లా మామునూరు 4వ బెటాలియన్‌క అర్ఎస్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కమాండెంట్ డి శివప్రసాద్ చేతుల మీదుగా కఠిన సేవాపథకం అందుకున్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో జీవితాలను గడుపుకోవాలి

**-మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్‌గౌడ్**

మరిపెడ,ఆగష్టు16,ప్రభాతవార్త



మరిపెడ సర్కిల్ పరిధిలోని ప్రజలు ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా ప్రశాంత మైన వాతావరణంలో తమ జీవితాలను సుఖవంతంగా గడుపుకోవాలని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్ ప్రజలను కోరారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని సిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణం మిన్న అని వాహనాలు అతివేగంగా నడిపి తమ ప్రాణాలను కోల్పోవద్దన్నారు. ఆటోలలో పరిమితికి మించిన ప్రయాణికులకు ఎక్కించరాదని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే అట్టి వాహన యజమానులపై శాఖపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాక్టర్ ఓనర్లు ట్రాక్టర్ వెనకాల రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా వేయించాలన్నారు. అక్రమ వ్యాపారాలైన నాటు సారాయి తయారుచేసినా, విక్రయించినా, నల్లబెల్లం, గుటుక, గంజాయి, రేషన్‌బియ్యం, అక్రమ ఇసుక తదితర అక్రమ వ్యాపారాలు చేస్తే సహించేది లేదన్నారు. చట్టానికి లోబడి తమ వ్యాపారాలను చేసుకోవాలని అధిక లాభాలకు వెళ్లి కటకటాల పాలు కావొద్దన్నారు. వారి వెంట ఎస్సై బోలగాని సంతోష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# తొర్రూరు వార్త

## మహిళలను కించపరుస్తు వాక్యలు చేయడం సరికాదు

గార్ల, ఆగష్టు16 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ విషయంలో రాష్ట్ర మహిళలను కించపరుస్తూ మాట్లాడటం కెటిఆర్‌కు సరికాదని మండల కాంగ్రెస్ పార్టి తీవ్రంగా ఖండించింది. మండల పార్టి ఆద్వర్యంలో శుక్రవారం స్ధానిక నెహ్రూసెంటర్‌లో కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. రాష్ట్రప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిండంతో మహిళలు బస్సులలో డ్యాన్సులు వేస్తున్నారని ఆరోపిస్తు మాట్లాడటం తనస్థాయికి సరికాదని వారు సూచించారు. ఈకార్యక్రమంలో పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, నాయకులు బాపనపల్లి సుందర్, గులగట్టు లెనిన్, కోలకుమార్‌గౌడ్, భూక్య అశోక్, రాంసింగ్, పిల్లలమర్రి వీరస్వామి, చిలకబాబు, కాముని శ్రీనివాస్, గుగులోత్ హరి, ఇఆస్లవత్ రావూజీ, ఇమ్రాన్ పఠాన్, మూడు రాములు, రామ్‌కుమార్, మొగిలి వెంకన్న, గులగట్టు బాబు, మేడిపల్లి నాగరాజు, కడియం వెంకన్న, భూక్య కీమా, తదితరులున్నారు.

## మండలంలో భక్తిశ్రద్దలతో ఘనంగా లక్ష్మీవ్రత పూజలు

**-శ్రీలక్ష్మీనారాయణస్వామి**

**ఆలయంలో సామూహిక కుంకుమపూజలు**

గార్ల, ఆగష్టు16 ప్రభాతవార్త:

శ్రావణమాసం శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారలను ఇంట్లో కొలుసుకోవడం ఆనవాయితీ అందులో భాగంగా రెండవ శుక్రవారం మండలంతో పాటు మండల కేంద్రంలో చాలాకుటుంబాలలో మహిళలు అమ్మవారిని భక్తిశ్రద్దలతో కొలుసుకొని లక్ష్మీవ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునే తలంటు స్నానాలు ఆచరించి ఇంటిని శుభ్రం పరిచి తోరణాలు కట్టుకుని అమ్మవారిని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి కుటుంబ సభ్యులు మహిళలను అహ్వానించుకొని అమ్మవారికి చీరసారా, పసుపు, కుంకుమ,లు పండ్లు, ఇష్టమైన నైవేద్యాలను సమర్పించి లక్ష్మీఅష్టోత్తర శతనామావలితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం శుక్రవారం అమ్మవారికి ఎంతో ఇష్టప్రదమైన రోజు ఈరోజు అమ్మవారిని ఇష్టంగా భక్తిశ్రద్దలతో పూజించి కొలుసుకోవడం. కుటుంబాలను చల్లగా చూడాలని కోరుకున్నారు. అనంతరం కుటుంబసభ్యులు మహిళలకు పసుపు, కుంకుమ, వాయినాలు సమర్పించి ప్రసాదాలు అందించి అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఉదయం అమ్మవారికి మహిళలు సామూహికంగా లక్ష్మీవ్రత పూజలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. తొలుత ఆలయఅర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చారీలు మంత్రోత్సరణాలతో అమ్మవారలకు అభిషేకాలు నిర్వహించి పసుపు కుంకుమ, పూలమాలతో ఘనంగా అలంకరించి పూజామండపంలోకి వేంచేపుచేసినారు. ఈసందర్బంగా అర్చకులు లక్ష్మీసహస్ర లక్ష్మీఅష్టోత్తర శతనామాలు మంత్రోత్సరణాలు వల్లించగా మహిళలు సామూహికంగా కుంకుమ పూజలు చేసి మంగళహారతులతో అమ్మవారికి వరలక్ష్మీ వ్రతం చేసి అమ్మవారి దీవేనలు పొందారు. ఈకార్యక్రమంలో కొదుమూరి శ్రావణి, చందాసంధ్య, బోనగిరి సరోజిని, పులిమాటి జయలక్ష్మీ, పుల్లఖండం జ్యోతి, అత్తులూరి పద్మావతి, తదితరులున్నారు.



## ఆటో నుండి జారిపడి ఒకరి మృతి

చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త

ప్రమాదశాత్తు ఆటో నుండి జారిపడి ఒ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామ సమీపంలో శుక్రవారం నెలకొంది.స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన మంద మల్లయ్య గౌడ్ (55) అనే వ్యక్తి పని నిమిత్తం వరంగల్‌కు బయలుదేరాడన్నారు.ఆటోలో వెళుతుండగా నెక్కొండ సమీపంలో ప్రధాన రహదారిపై లోలెవెల్ వంతెన వద్ద ప్రమాదవశాత్తు జారీ కింద పడ్డాడు అన్నారు.ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగిలాయన్నారు.చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు.మృతుడికి భార్య ఒక కుమార్తె ఉన్నారు.మృతుడి భార్య పుల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ తెలిపారు.

### పురుగుల మందు తాగి మరొకరు...



చెన్నారావుపేట మండల కేంద్రంలో పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు.కుందేలు రాజేష్(30) అనే వ్యక్తి తల్లితో గొడవపడి గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు అన్నారు.ఎంజీఎంలో చేర్పించగా ఆరోగ్యం విషమించి చికిత్స పొందుతూ మృతి చెందడన్నారు.మృతుడి తల్లి సుభద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ తెలిపారు.

# భర్త కోసం యువతి మౌన పోరాటం

**- భార్యగా పరిచయం చేస్తూ 14 సంవత్సరాలు సహజీవనం**

**- ఆంధ్ర అమ్మాయికి దళిత సంఘ నాయకుల అండ**

భీమదేవరపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త



భర్త ఆచూకీ కోసం యువతి మౌన పోరాటం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి జిల్లా, సీతానగరం మండలం, చిన్నకొండపూడి గ్రామానికి చెందిన చిడిపి చంద్రకళను భీమదేవరపల్లి మండలం, మేజర్ గ్రామ పంచాయితీ, ములకనూర్ గ్రామానికి చెందిన బొల్లంపల్లి రామచంద్రం రెండవ కుమారుడైన బొల్లంపల్లి రంజిత్ ఉద్యోగరీత్యా రాజమండ్రి ప్రైవేట్ ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తూ అదే హాస్పిటల్లో స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తున్న చిడిపి చంద్రకళను 2011లో పరిచయం చేసుకొని స్నేహాన్ని ప్రేమగా మలిచి 2018లో రాజమండ్రిలోని బ్రదర్ చర్చిలో పెళ్లి చేసుకొని ఆంధ్రప్రదేశ్ వివిధ ప్రాంతాలైన భీమవరం, అశ్వారావుపేట ప్రదేశాలలో పనిచేస్తూ భార్యగా పరిచయం చేస్తూ గత 14 సంవత్సరాలు కాపురం చేసి మూడుసార్లు గర్భాన్ని గర్భనిరోధక మాత్రలతో గర్భాన్ని తొలగించివేసి మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేసింది. రంజిత్ అవసరాల నిమిత్తం ఐదు లక్షల విలువ గలిగిన బంగారం తాకట్టు పెట్టి మూడు లక్షల రూపాలయను తన అవసరాలకు వాడుకున్నాడని ఆంధ్ర యువతి తెలిపింది. మాదిగ కులస్తురాలు అని వివక్షత చూపిస్తూ యువకుడి కుటుంబం సభ్యులు 50 లక్షల కట్నాన్ని తెస్తేనే కుటుంబ సభ్యురాలుగు అంగీకరిస్తామని అన్నారని యువతి ఆవేదన వ్యక్తం చేస్తూ తనకు న్యాయం చేయాలని భర్త ఇంటి ముందు మౌన పోరాటం చేయడంతో మండల దళిత సంఘ నాయకులు అండగా నిలిచారు.

## కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషిచేసిన వారికి ప్రాదాన్యత ఇవ్వాలి

గార్ల, ఆగష్టు16 ప్రభాతవార్త:



గత దశాబ్దకాలం పాటు కాంగ్రెస్‌పార్టీ, యువజన కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పనిచేసిన యువజన నాయకులకు ప్రాధాన్యత కల్పించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష శుక్రవారం ఒక పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ, లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీతరుపున నిలిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేసిన వారిని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, ముఖ్య నాయకులు ప్రోత్సహించాలని కోరారు. పార్టీ అధికారంలో లేకపోయినా కష్టాకాలంలో సైతం పార్టీను మారకుండా గుండెనిబ్బరం, మనోధైర్యంతో పార్టీనే నమ్ముకొని పార్టీ నిబంధనలకు అనుగుణంగా పార్టీ శ్రేయస్సుకు కృషి చేసిన వారికి యూత్ కాంగ్రెస్ గార్లమండల అధ్యక్ష ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటువేసి గెలుపించుకు తీరాలని ఆయన కోరారు.

## లైబ్రరీ సైన్స్‌లో విస్తృత ఉపాధి అవకాశాలు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 16 ప్రభాతవార్త :

లైబ్రరీ సైన్స్‌లో విస్తృత ఉపాధి అవకాశాలు ఉంటాయని విశ్వవిద్యాలయ దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ లైబ్రరీ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ బి.రాధికారాణి అధ్యక్షతన విభాగంలో శుక్రవారం నిర్వహించిన ఎంఎల్ఐఎస్‌సీ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోటీ ప్రపంచంలో విద్యార్థుల జ్ఞాన సముపార్జనే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. విద్యార్థుల వృద్దికి, సమగ్ర మూర్తిమత్వ నిర్మాణానికి గ్రంథాలయాలు దోహదపడుతాయని తెలిపారు. అతిథిగా విచ్చేసిన తెలంగాణ విశ్వవిద్యాలయం లైబ్రరీ సైన్స్ విభాగ అధ్యాపకులు డాక్టర్ టి.సంపత్ మాట్లాడుతూ విద్యార్థులను గొప్ప వ్యక్తులుగా తీర్చే ప్రదేశం గ్రంథాలయం అన్నారు. విద్యార్థి తనకు తాను కోసం దిశా నిర్దేశం చేసుకుంటాడన్నారు. కార్యక్రమంలో కుల్స జనరల్ సెక్రటరీ ములుగు డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ బి.జగదీష్, ఇతర అతిథులు, విద్యార్థులు రేణుక, భాగ్యలక్ష్మీ, భానుప్రసాద్, సాహిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కోదండరాంకు శుభాకాంక్షలు తెలిపిన తారకరామారావు

గార్ల, ఆగష్టు16 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఉద్యమ జెఏసి చైర్మన్, తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య కోదండరాంను తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకులు, గార్ల జీవంచిపల్లి గ్రామానికి చెందిన గిన్నారపు మురళి తారకరామారావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం తెలంగాణ శాసన మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన ఆచార్య కోదండరాంను కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థి మృతి చెందడం బాధాకరం, సభ్యులను ఓదార్పు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండలంలోని దండేపల్లి గ్రామానికి చెందిన గొట్టే కిషన్ కుమారుడు గొట్టే వరుణ్ 15 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం రఘు పరామర్శించి వ్యక్తిగత ప్రగాడ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శనిగర రమేష్, మాజీ ఎమ్మెల్యే ఖాందారి జనార్దన్, రఫీ, వెంకటేశ్వర్లు తదితరులు పరామర్శించిన వారలో ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

### వ్యక్తి మృతి కేసుల నింధితుల రిమాండ్

ఏటూర్‌నాగారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల కేంద్రానికి చెందిన గావిడి రాములుని ఈనెల 4వ తేదీ రాత్రి సమయంలో ఎడం సారమ్మ , శివ నాగరాజు, ఏనక సరితలు తీవ్రంగా గాయ పరచడంతో ఏటూర్‌నాగారం సామాజిక వైద్యశాలతో చికిత్స పొందుతూ 10వ తేదీన రాములు మృతి చెందగా, మృతుని రెండవ అన్న కూతురు సోమలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం..... గావిడి రాములు నిత్యం మద్యం సేవించి తిరుగుతూ ఉండేవాడని, గావిడి రాములు ఉన్నటువంటి మూడెకరాల భూమిని ఎలాగైనా కాజేయాలనే దురుద్దేశంతో పైన తెలిపిన ముగ్గురు వ్యక్తులు 4వ తేదీన రాత్రి సమయంలో కర్రలతో మరియు కాళ్లతో కొట్టగా, తీవ్రంగా గాయపడిన రాములు మృతి చెందడం జరిగింది. రాములు మరణిస్తే ఆయన భూమి వాటా తనకే దక్కుతుందనే అత్యాశతో రాములుపై దాడి చేశారని, దాడితో రాములుకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందాడని సిఐ తెలిపారు. సోమలక్ష్మీ ఫిర్యాదు మేరకు పై ముగ్గురు నింధితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

పరకాల, ఆగస్టు 16, ప్రభాతవార్త



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్దమైన శుక్రవారం పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు కొలుగూరి కుమారస్వామి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం పనుల నిమిత్తం బయటకు వెళ్లగా ఆకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి గుడిసె పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో టీవీ, బీరువా, వంట సామాగ్రి మంటల్లో కాలి బూడిదయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కట్టు బట్టలతో బయట ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధితుడు కొలుగూరి కుమారస్వామి భోరుమన్నారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ప్రొ.హనుమంత్‌నాయక్‌కు పలువురి శుభాకాంక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 16 ప్రభాతవార్త :



కేయూ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రొ.హనుమంతునాయక్‌ను శుక్రవారం సీనియర్ ప్రొ.యూనివర్సిటీ ప్రిన్సిపాల్ సురేష్‌లాల్, కంప్యూటర్‌సైన్స్ అసిస్టెంట్ ప్రొ. రమేష్, కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రాజునాయక్ గుగులోతు, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బోకే అందించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన పరిశోధక విద్యార్థి నాయకులు వెంకట్ మాలోతు, రమేష్ భూక్యా, రమేష్ గుగులోతు, డా.రాజేందర్, సుమన్, సూర్య ధరావత్, సతీష్, దేవేందర్, వంశీ, డా.సూర్యనారాయణ, విద్యార్థిసంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియచేశారు.

# రుణమాఫీలో సాంకేతిక సమస్యలు పరిష్కరిస్తున్నాం



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రుణమాఫీలో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని వ్యవసాయశాఖ, బ్యాంక్, సహకార సంఘాల అధికారులకు జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ పలుసూచనలు జారీచేస్తూ రుణమాఫీ అయిన రైతులకు వివిధ సాంకేతిక కారణాల వలన వారి అకౌంట్లలో డబ్బులు జమకాకపోవడంతో వాటిలోగల ముఖ్యమైన కారణాలను పరిశీలించాలన్నారు. బ్యాంక్ అకౌంట్‌లకు సరైన ఆధార్‌కార్డు లింక్ కాకపోడం, కుటుంబ నిర్ధారణ జరగవలసి ఉండడం, పట్టాదారు పాసుపుస్తకం లేకపోవడం, ఆధార్‌లో గల పేరుకు బ్యాంక్ అకౌంట్‌లలో గల పేరుకు తేడా ఉండడం, తీసుకున్న రుణం అసలుకన్నా వడ్డీ ఎక్కువ కలిగి ఉండడం మొదలగు కారణాలతో డబ్బులు జమకాలేదన్నది తమ దృష్టికి వచ్చిందని సంబంధిత పూర్తి ఆధారాలతో ఆయా అధికారులను రైతులు కలవాలన్నారు. ఈసమస్యల పరిష్కారానికి మండల వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో సమస్య కలిగిన ప్రతీ రైతుయొక్క ఆధార్‌కార్డు పరిశీలన, బ్యాంక్ అకౌంట్‌ల పరిశీలన, కుటుంబ సభ్యుల పరిశీలన, ఇతర సమస్యల పరిశీలనచేసి వాటిని సరిచేసి పోర్టల్‌లో నమోదు చేయడానికి ఆదేశాలు ఇచ్చామని కలెక్టర్ తెలియచేశారు. వివిధ కారణాలతో డబ్బులు జమకాని రైతులు నేరుగా సంబంధిత మండల వ్యవసాయ అధికారిని కలిసి వారికి తగిన సరైన పత్రాలు అందించి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా తెలియచేశారు.

# పాండవుల గుట్టలను అభివృద్ధి చేస్తాం...

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## ఈనెల 20న పాండవుల గుట్టకు మంత్రుల రాక

## జిల్లా కలెక్టర్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

రేగొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఈనెల 20వ తేదిన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, ఇరత ముఖ్య నేతలు భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని పాండవుల గుట్టలో పర్యటించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాండవుల గుట్ట వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గుట్టపైకి మెట్ల మార్గంలో కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి నడుచుకుంటూ వెళ్లారు. గుట్టపైన ఉన్న పాండవుల గుహ, కుంతీ గుహ, మేకల బండ, మింగీస బండ, కోట కట్టలు, పురాతన గుహ, శిలా తోరణంలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాండవుల గుట్టనఉ పర్యాటక ప్రాంతంగా పాండవుల గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈనెల 20వ తేదిన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, ఇతర ముఖ్య నేతలు హాజరు కానున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మేడిగడ్డ పర్యటనకు రోడ్డు మార్గంలో వచ్చిన సందర్భంలో పాండవుల గుట్ట చుట్టుపక్కల ఉన్న గ్రామాలైన రావులపల్లి, తిరుమలగిరి, జగ్గయ్యపేట, వెంకటేశ్వర్లపల్లి, కొత్తపల్లి(బి), జూబ్లీనగర్ గ్రామాల నుండి పాండవుల గుట్టకు వచ్చే అన్ని రోడ్లను డెవలప్ చేసేలా ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్, మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, తాసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నగేష్, సెక్షన్ ఆఫీసర్ గౌతమి, పంచాయతీ కార్యదర్శి మమత, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్‌రావు, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, పున్నం రవి, పట్టెం శంకర్, మైసా బిక్షపతి, ఐలి శ్రీధర్ గౌడ్, దుగ్యాల రాజేశ్వరరావు, పాతపెల్లి సంతోష్, కోలపాక సాంబయ్య పాల్గొన్నారు.





# నేనింతే అధికారిపై ఎమ్మెల్యే చర్యలేవి..?

## మయూరి మండల సమాఖ్య వార్షికసభ నిర్వహించేదెప్పుడు..!

## ఎపిఎం పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్త చేసినా...

## ఏపిఎంపై ఎమ్మెల్యే డా.మురళినాయక్ ఆగ్రహం ఉత్తుత్తిదేనా...

## ఆగ్రహం వ్యక్తం చేసినా చర్యలు తీసుకోకపోవడంపై

## మండల వాసులు చర్చించుకోవడం ఆసక్తిగా మారిన వైనం



నెల్లికుదురు,ఆగష్టు 16, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లోని మహిళా సంఘాలను అనుసంధానం చేస్తూ, మండల కేంద్రంలో గ్రామాల్లోని మహిళా సంఘాల నిర్వహాణ చేయడానికి మండల కేంద్రంలో ఉన్న కార్యాలయమే వెలుగు కార్యాలయం(మయూరి మండల సమాఖ్య). మండల సమాఖ్య ఆధ్వర్యంలో 2023..24 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలోని వివిధ గ్రామాల పొదుపు సంఘాల ద్వార వచ్చిన జమ, ఖర్చులతోపాటు జీతాల చెల్లింపు తదితర ఖర్చులను వార్షిక మహాసభను నిర్వహించి పొదుపు సంఘాలతోపాటు కమిటీలకు తెలియచేయాల్సి ఉండగా, ఈ సమావేశాన్ని ఈనెల 3న నిర్వహించి సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే డా.మురళి నాయక్‌కు ఆహ్వానించారు. మహసభకు హజరైన ఎమ్మెల్యే వేధికపై అశీన్నులు కావడంతో ఎదురుగా నిలపడి ఉన్న మహిళలను చూసి, ఇది మహిళలకు సంబంధించిన సమావేశం కదా! వారికి కనీసం కూర్చోవడానికి సీట్లు ఏర్పాటు చేయలేదని, ఇరుకు గదిలో సమావేశం పెట్టారని ఇదేమి పద్దతని ఏపిఎం అడుగగా కేవలం సంఘానికి ముగ్గురి చొప్పున మాత్రమే సమావేశానికి పిలిచినందున వెలుగు కార్యాలయంలోనే ఏర్పాటు చేశామని, ఐనా మా బడ్జేజ్‌ను బట్టి, ఖర్చులను బట్టి సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటామనే రీతిలో అ.. అధికారి ఎమ్మెల్యేకు సమాధానం ఇవ్వడంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే అక్కడిక్కడే సమావేశాన్ని వాయిదా వేసి విశాలమైన స్థలంలో మరోసారి వార్షిక మహాసభను నిర్వహించండిని హుకుం జారీ చేయడంతోపాటు సంభందిత ఏపిఎంను మీ పద్ధతి మార్చుకోవాలని, నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే ఏ అధికారినైనా ఉపేక్షిస్తే లేదని చర్యలు తీసుకుంటామని చివరకు ఎమ్మెల్యే ప్రెస్‌మీట్‌పెట్టి చెప్పి దాదాపు 15రోజులు కావస్తున్న ఇంతవరకు అ..అధికారిపై ఎమ్మెల్యే చర్యలు తీసుకోలేదని, ఆర్థిక లావాదేవిలు తెలియాల్సిన వార్షిక సభను ఇంతవరకు నిర్వహించకపోవడంతో ఎమ్మెల్యే ఏపిఎంపై ఆగ్రహించి చర్యలు తీసుకుంటాన్న మాటలు ప్రెస్‌మీట్‌లో చెప్పిన విషయాలు ఉత్తుత్తివేనా అని పలువురు మహిళలతోపాటు మండల ప్రజలు చర్చించుకోవడం విశేషంగా మారింది.



# అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగుకి జిల్లా కలెక్టర్ సమీక్ష



ములుగు జిల్లా, ప్రభాతవార్త :

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదలను పక్కాగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు పూర్వ దిద్యా కేంద్రాల ఏర్పాటుకు అంగన్వాడీ టీచర్లకు అందించిన శిక్షణ వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడులూ అంగన్వాడీ టీచర్లకు అందించిన శిక్షణ వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల ఎదుగుదలను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని పిల్లల ఎదుగుదల పర్యవేక్షణలో అవసరమైతే సిబ్బందికి శిక్షణ అందించాలన్నారు. అంగన్వాడీ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9 గంటలకు ఓపెన్ చెయ్యాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు ఎదుగుదల లేని పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పౌషికాహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో సామ్ (బరువు తక్కువ) స్టంట్ (ఎత్తు తక్కువ) పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆలామృతం ప్లస్ పోషకాహారం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లల ఎదుగుదలను రెగ్యులర్‌గా మానిటర్ చేయాలని అంగన్‌వాడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, గర్భిణీ స్త్రీలు రెగ్యులర్‌గా అంగన్వాడీ కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా అనే అంశాన్ని సూపర్వైజర్ పర్యవేక్షించాలని గర్భిణీ స్త్రీలు రాని పక్షంలో దానికి గల కారణాలను తెలుసుకుంటూ వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూపర్ వైజర్‌లకు సూచించారు. ఈసమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా, సిడిపిఓలు, సూపర్వైజర్స్, పోషణ అభియాన్ సిబ్బంది సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల చికిత్సలో ప్రైవేట్ ఆస్పత్రులు బాధ్యతగా వ్యవహరించాలి

## హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల చికిత్సలో ప్రైవేట్ ఆస్పత్రులు బాధ్యతగా వ్యవహరించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశానుసారం సీజనల్ వ్యాధులపై జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేట్ ఆసుపత్రులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో జ్వరాలతో వచ్చిన వారికి రాపిడ్ కిట్ ద్వారా డెంగ్యూ పాజిటివన వచ్చినట్లయితే దానిని నిర్ధారణ చేసకోవడానికి ఎంజీఎం లేదా టి-డయాగ్నస్టిక్ హబ్‌లలో ఎలీషా పరీక్షకు పంపించాలని అన్నారు. ఒకవేళ ప్రైవేట్ ఆస్పత్రులలో ఎలీసా పరీక్ష అందుబాటులో ఉన్నట్లయితే అక్కడే పరీక్షించి వివరాలను తెలియజేయాలన్నారు. పేషెంట్స్ డెంగ్యూ పాజిటివ్ అనగానే భయానికి లోను అవకుండా వారికి తగిన ధైర్యాన్ని కల్పించాలని అన్నారు. అన్ని ప్రైవేట్ ఆస్పత్రిల్లో పరీక్షల చార్జిలు, బెడ్ చార్జీలు, మందుల ఖరీదు ఎంత అవుతుందనేది ఆసుపత్రులలో చేరే ముందే పేషెంట్స్‌కు తెలియజేయాలని, అలాగే చట్ట ప్రకారం అన్ని చార్జీలు వివరాలను అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే వారిని ఆసుపత్రిలో చేర్చుకోవాలని, ఆసుప్రతిలో చేరటం భారంగా పరిగణించకూడదని అన్నారు. రాజీవ్ ఆరోగ్య నెట్వర్క్ ఆసుపత్రులలో గుర్తింపు పొందిన చికిత్సలను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలని, ఇవి పూర్తిగా ఎలాంటి నగదు చెల్లింపులు లేనటువంటివని పేషెంట్లకు ఇబబ్బంది కలిగించొద్దని, వారు డిశ్చార్జ్ అయ్యేంతవరకు ఎలాంటి అదనపు చెల్లింపులు వసూలె చేయవద్దని ప్రైవేట్ ఆసుపత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి, అదనపు డిఎంహెచ్వోమదన్ మోహన్ రావు, ఐఎంఏ మరియు ప్రైవేట్ ఆసుపత్రి నుండి డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ బింగి శ్రీనివాస్, పరకాల ఆస్పత్రి సూపర్డెంట్ గౌతమ్ చౌహన్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

